RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



## చిన్న పిల్లల మిస్సింగ్ కేసులు
### దత్తత నిబంధనలు సరళీకరించాలని సుప్రీం సూచన

న్యూఢిల్లీ:,మనసాక్షి: ఇటీవల పలు రాష్ట్రాల్లో చిన్నారుల మిస్సింగ్ పై మీడియాలో వార్తలు సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో చిన్నారుల మిస్సింగ్‌పై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతి ఎనిమిది నిమిషాలకొక చిన్నారి మిస్ అవుతున్నారనే వార్తలు వస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న తెలిపారు. ఈ క్రమంలో దత్తత నిబంధనలు సరళీకృతం చేయాలని సూచించారు. పిల్లల దత్తత నిబంధనలు కఠినతరంగా ఉండటం వల్ల అక్రమ పద్ధతుల్లో దత్తత తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు నాగరత్న. చిన్నారుల మిస్సింగ్ అంశంపై జిల్లాకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని గత విచారణలో సూచించింది సుప్రీంకోర్టు. తెలంగాణలో అక్రమ దత్తత వ్యవహారంలో పలు కేసులు బయటకు వచ్చాయని న్యాయవాది గుర్తుచేశారు. ఈ విషయంపై అన్ని రాష్ట్రాలతో సమావేశాలు నిర్వహించేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరారు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి.

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :51 | బుధవారం 19 నవంబర్ 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in




పేరుమార్చి బనకచర్ల
## నిర్మాణం
ఎపి తీరుపై పాటిల్ మందు అభ్యంతరం

ఢిల్లీలో తెలంగాణ మంత్రి ఉత్తమ్ వెల్లడి




## అర్బన్ నక్సల్స్ ఉచ్చులో పడొద్దు
బతికున్న వారు వెంటనే లొంగిపోవావాలి

కేంద్రమంత్రి బండి సంజయ్ హితవు



# హిడ్మా ఎన్‌కౌంటర్..



- ఏపీలోని మారేడుమిల్లి అడవుల్లో భద్రతాదళాల ఎదురుకాల్పుల్లో 'మోస్ట్ వాంటెడ్' మృతి
- హిడ్మా భార్య రాజే, మరో నలుగురు మావోయిస్టులు కూడా..
- అల్లూరి జిల్లా నెల్లూరు ఇజ్జలూరు మధ్య తెల్లవారుజామున ఎదురుకాల్పులు
- తప్పించుకున్న మరికొందరి కోసం ముమ్మరంగా కొనసాగుతున్న వేట
- నిఘా వర్గాల పక్కా సమాచారంతో గురి పెట్టిన పోలీసు బలగాలు
- ఎన్‌కౌంటర్ బూటకమని పౌరహక్కుల సంఘం ఆరోపణ



**అమరావతి:,మనసాక్షి:** వరుసగా పలువురు అగ్రనేతల ఎన్‌కౌంటర్లు, లొంగుబాట్లతో విలవిలలాడుతున్న మావోయిస్టులకు కోలుకోలేని భారీ ఎదురుదెబ్బ తగిలింది! రంపచోడవరం అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, గెరిల్లా దాడుల వ్యూహకర్త మడివి హిడ్మా మృతి చెందినట్లు పోలీసు ఉన్నతాధికారులు ప్రకటించారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌చార్జ్‌హిడ్మాతో పాటు ఆయన భార్య మడకం రాజే అలియాస్ రాజక్క, మరో నలుగురు మావోయిస్టులు దేవ్, లక్మల్ అలియాస్ చైతు, మల్ల అలియాస్ మల్లలు, కమ్లూ అలియాస్ కమలేశ్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం నెల్లూరుఇజ్జలూరు మధ్య అటవీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున 6 నుంచి ఏడు గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు పేర్కొన్నారు. నిఘా వర్గాల సమాచారంతో ఏవోబీ సరిహద్దుల్లో వారం రోజులుగా కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు మావోయిస్టులు తారసపడటంతో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నట్లు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఓ ప్రకటనలో తెలిపారు. ఘటన వివరాలను ఇంటెలిజెన్స్ అదనపు డీజీ మహేశ్ చంద్ర లడ్హా, ఎస్పీ అమిత్‌బర్దర్ రంపచోడవరం పోలీస్ స్టేషన్ వద్ద మీడియాకు వెల్లడించారు. సమావేశంలో రంపచోడవరం ఓఎస్డీ పంకజ్‌కుమార్ మీనా, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ధర్మప్రకాశ్ పాల్గొన్నారు. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో రెండు ఏకే 47 రైఫిల్స్,

పిస్తోలు,

రివాల్వర్, సింగిల్ బ్యారెల్ గన్‌తోపాటు 28 రౌండ్ల ఏకే 47 రైఫిల్స్ బుల్లెట్లు, 5 రౌండ్ల పిస్తోలు బుల్లెట్లు, ఖాళీ ఏకే 47, పిస్తోలు షెల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు లడ్హా తెలిపారు. వీటితోపాటు ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, 150 నాన్ ఎలక్ట్రికల్ డిటోనేటర్లు, 25 మీటర్ల ఫ్యూజ్ వైర్, ఎలక్ట్రికల్ వైర్ బండిల్, ఏడు కిట్ బ్యాగులను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. మరి కొందరు మావోయిస్టులు తప్పించుకున్నట్లు భావిస్తున్నామని, వారి కోసం భద్రతా బలగాల కూంబింగ్ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు.

### 'మోస్ట్ వాంటెడ్' మృతి

ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అల్లూరి జిల్లాల్లో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కాకినాడ జిల్లా కొప్పవరంలో ఇద్దరు మావోయిస్టులను అరెస్టుచేశారు. అలాగే ఏలూరులో 15 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అల్లూరి జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌పై ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని పరిణామాలతో మావోయిస్టులు ఏపీకి రావాలని చూస్తున్నారని మహేశ్ చంద్ర తెలిపారు. మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు.

**పలు జిల్లాల్లో ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు**

**ఏలూరులో 15మందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం**

## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం

కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన







## కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం

30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో 10శాతం ఉంటాం

ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్‌తో మార్పు

వేగంగా అనుమతులు లభిస్తేనే పురోగతి సాధ్యం

పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో రేవంత్ రెడ్డి




## అధైర్యపడకండి...
### అన్నదాతలకు అండగా ఉంటాం

21న జాతీయ రహదారుల దిగ్బంధం

పత్తి, సోయాబిన్ పంటలను వెంటనే కొనాలి

పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి

ఆదిలాబాద్ పత్తి మార్కెట్ సందర్శించిన కెటిఆర్

నేరడిగొండలో కొనుగోలు కేంద్రాల పరిశీలన మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్న కెటిఆర్

"ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సాగయ్యే పత్తి ప్రపంచంలోనే అత్యంత నాణ్యమైందని దక్షిణ భారత మిల్లుల అసోయేషన్ ఎప్పుడో నిర్ధారించింది. ఈ పత్తిని విదేశాలకు ఎగుమతి చేసేలా నిబంధనలు తీసుకురావాల్సిన మోదీ ప్రభుత్వం, విదేశాల నుంచి దిగుబడి చేసుకుంటోంది. సీసీఐ ఈ ఏడాది కొత్తగా కపాస్ కిసాన్ యాప్, బయోమెట్రిక్ పద్ధతి తీసుకురావడం, కొనుగోళ్లను ఎకరాకు ఏడు క్వింటాళ్లకు పరిమితం చేయడంతో గత్యంతరం లేని రైతులు వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్నారు. తెలంగాణ కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు కనీసం ప్రధాని మోదీని కలిసి రైతులకు న్యాయం చేయాలని కోరే ధైర్యం చేయడంలేదు"



## 2015-16.. గ్రూప్-2 రద్దు

- నాటి ఎంపిక జాబితా కొట్టివేత
- పునర్ మూల్యాంకనం నిర్వహించి అర్హుల జాబితా విడుదల చేయాలి
- 8 వారాల్లో ప్రక్రియ పూర్తవ్వాలి
- రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సంచలన తీర్పు
- హైకోర్టు ఉత్తర్వులు, సాంకేతిక కమిటీ సిఫార్సులను కమిషన్ ఉల్లంఘించిందని వ్యాఖ్య

**హైదరాబాద్:,మనసాక్షి:** 2015–16 గ్రూప్–2ను రద్దు చేస్తూ మంగళవారం హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నాటి ఎంపిక జాబితాను కొట్టివేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం, తుడిపివేతలున్న పార్ట్–బి పత్రాలను పునర్ మూల్యాంకనం చేయడం చెల్లదని పేర్కొంది. హైకోర్టు తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా వ్యవహరించే అధికారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు లేదని తేల్చి చెప్పింది. జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తున్నపుడు వాటిని పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమేనని తేల్చి చెప్పింది. 2019 అక్టోబరు 24న ఇచ్చిన ఫలితాలు ఏకపక్షమని,

చట్టవిరుద్ధమని వాటిని రద్దు చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులు, హైకోర్టు తీర్పునకుఅనుగుణంగా తిరిగి మూల్యాంకనం నిర్వహించి అర్హుల జాబితాను విడుదల చేసి నియామకాలు చేపట్టాలని, ఈ ప్రక్రియను 8 వారాల్లో పూర్తి చేయాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. దిద్దుబాటు, వైట్‌నర్ వినియోగం, డబుల్ బబ్లింగ్ జరిపినవాటిని మూల్యాంకనం చేయడం ద్వారా చేపట్టిన నియామకాలను రద్దు చేయాలంటూ పలువురు దాఖలు చేసిన 6 పిటిషన్‌లపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి ఈమేరకు తీర్పు వెలువరించారు.

# పదిరోజుల పాటు

## వైకుంఠం ఏకాదశి దర్శనాలు



తిరుమల: శ్రీవారి భక్తులకు శుభవార్త చెబుతూ తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈసారి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నట్లు టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30న తేదీ నుండి వచ్చే సంవత్సరం జనవరి 8వ తేదీ వరకు భక్తులకు ఈ ప్రత్యేక దర్శనావకాశం అందుబాటులో ఉండనుంది. టిటిడి బోర్డు సమావేశ వివరాలను ఛైర్మన్ బిఆర్ నాయుడు మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. పది రోజుల కాలంలో 182 గంటల దర్శన సమయం ఉండగా.. అందులో 164 గంటలు సాధారణ భక్తులకే ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు టీటీడీ తెలిపింది. మొదటి 3 రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.. వైకుంఠ దర్శనాల ప్రారంభయ్యే మూడు రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనం రద్దు చేయబడ్డాయని.. జనవరి 2 నుండి టికెట్ కేటాయింపు ఉంటుందని ప్రకటించింది.. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రూ.300 దర్శన టికెట్లు 15,000 వేల చొప్పున విడుదల చేయనున్నారు.. శ్రీవాణి దర్శనాలకు సంబంధించిన టికెట్లు 1,000 చొప్పున అందుబాటులో ఉంచుతారు.. ఈ టికెట్లు సాధారణ పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా జారీ అవుతాయి. మొదటి మూడు రోజులకు ఈ–డిప్ సిస్టమ్ ద్వారా అంటే, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1వ తేదీల దర్శనాలకు అనుమతి ఇస్తారు.. ఈ–డిప్ ద్వారా టికెట్లు కేటాయింపు జరుగుతుంది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ అవకాశం ఉంటుంది.. డిసెంబర్ 2న లాటరీ విధానంలో ఎంపికైన వారికి టోకెన్లు కేటాయిస్తారు.. టీటీడీ వెబ్‌సైట్‌తో పాటు.. మొబైల్ యాప్, వాట్సాప్ సిస్టమ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, టోకెన్ కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. వైకుంఠ ద్వారా దర్శనం సందర్భంగా స్థానికులకు ప్రత్యేక కేటాయింపులు చేసింది టీటీడీ.. తిరుమల?తిరుపతి ప్రాంత భక్తులకు.. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకి 5,000 టోకెన్లు కేటాయించనున్నారు. ఈ ఏడాది వైకుంఠ దర్శనాల సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనం, ప్రత్యేక దర్శనం ఏడు రోజులపాటు రద్దు చేయబడింది. అత్యవసరంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే దర్శనం కల్పించబడుతుంది అని టీటీడీ స్పష్టం చేసింది.. క్యూలైన్‌లో నేరుగా నిల్చుని వచ్చే భక్తులకు కూడా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. తిరుమలలో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కాగా, వైకుంఠ ద్వారా దర్శనానికి ప్రతీ ఏడాది భక్తులు తిరుమలకు పెద్ద సంఖ్యలు తరలివచ్చే విషయం విదితమే. ఇకపోతే పరకామణి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, ఎవ్వరినీ వదలరాదని బోర్డు కోరింది.తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. పరకామణి చోరీ ఘటనపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోక్ అదాలత్‌లో రాజీ వెనుక కుట్రదారులను తేల్చేలా విచారణ జరపాలని తీర్మానం చేశారు. గతంలో నమోదైన కేసు పరిధి పరిమితంగా ఉండటంతోపాటు, ఇటీవల కాలంలోనూ మరికొన్ని చోరీ ఘటనల దృష్ట్యా మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. అలాగే అమరావతిలో వేంకటేశ్వరాలయం శంకుస్థాపనలో సిఎం పాల్గొంటారని ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు.

## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు





న్యూఢిల్లీ: జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు–2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం–2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేంద్రప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ–1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ–2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి.కేటగిరీ–3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీశ్‌కు కూడా అవార్డు దక్కింది.

# ఎపిలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో నేటి వరకు 2 లక్షల 36 వేల మెట్రిక్ టన్నులు సేకరించాం.. గత ఏడాదితో పోల్చితే 36 శాతం అదనంగా కొనుగోలు చేశామన్నారు. గత ఏడాది ఈ సమయానికి లక్షా 81 వేల మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగింది.. క్షేత్ర స్థాయిలో 16 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు.. గత ఏడాది 48 గంటల్లో రైతుల అకౌంట్లలో నగదు జమ చేస్తే, ఈ ఏడాది 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం.. ఇప్పటి వరకు 560 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.. అలాగే, 32 వేల 793 మంది రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది అని మంత్రి నాదెండ్ల వెల్లడించారు.
ఇక, ఈ సారి 6 వేల 600 మంది కౌలు రైతుల నుంచి కూడా ధ్యానం కొనుగోలు చేశామని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. రైతులకి ఇబ్బందులు కలగకుండా అవసరమైన రూ. 6 కోట్ల 34 లక్షల గన్ని బ్యాగ్స్ సిద్ధంగా ఉంచాం.. 32 వేల లారీలకు జీపీఎస్ అనుసంధానం చేసాం.. 50 వేల టార్పాలిలను సిద్ధం చేశాం.. ఇందులో 19 వేల టార్పాన్లను రైతు సేవ కేంద్రాల ద్వారా ఉచితంగా అందిస్తున్నాం.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పెట్టుకుందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు.

# పేరుమార్చి బనకచర్ల నిర్మాణం



న్యూఢిల్లీ: పోలవరం–బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోందని, ఆ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి పాటిల్‌తో భేటీ అనంతరం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఆ ప్రాజెక్టును పరిగణనలోకి తీసుకోవద్దని కేంద్రమంత్రిని కోరామని తెలిపారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు భూ సేకరణ కోసం కర్ణాటక జీవో జారీ చేసింది. 519 మీటర్లకంటే ఎక్కువ ఎత్తు పెంచవద్దని సుప్రీంకోర్టు స్టే ఉంది. స్టే ఉండగానే కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంచేందుకు చర్యలు చేపట్టింది. కర్ణాటక ప్రభుత్వం తెచ్చిన జీవోను కేంద్రజల్‌శక్తి మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణలోని పలు ఇరిగేషన్ ప్రాజెక్టులను నిధులివ్వాలని కోరామని అన్నారు. మా ప్రభుత్వంలో కేఆర్ఎంబీ టెలిమెట్రీ స్టేషన్ పనుల్లో పురోగతి వచ్చింది.

# కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం




హైదరాబాద్: హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నట్లు సిఎం రేవంత రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్–2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు. హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం వెల్లడించారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన దిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయి. కేంద్రం సహకరించకుంటే రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సి ఉందన్నారు దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించుకున్నట్లే మేం తెలంగాణ మోడల్ తీసుకొచ్చాం. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్లే మేం మూసీ పునరుజ్జీవం చేస్తున్నాం. గుజరాత్‌కు మోదీ ఇచ్చిన సహకారాన్నే మేం తెలంగాణకు కోరుతున్నాం అని వివరించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. తరవాత అభివృద్ధి గురించే మాట్లాడుతామని అన్నారు. అభివృద్ధిలో దూసుకు వెళ్లాలన్నదే తమ అభిమతమని అన్నారు. మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదని, టోక్యో, సింగపూర్ లాంటి వాటితోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఏపీ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభాయ్ మోహన్‌లాల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ నక్సల్స్ ఉచ్చులో పడొద్దు



వేములవాడ:అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారకులని తెలిపారు. నక్సల్స్‌కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులని అభివర్ణించారు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. వారిని చూసి మోసపోవద్దంటూ ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు. వారి మాటలు నమ్మి అమాయక,పేద ప్రజలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 4 నెలల గడువు మాత్రమే ఉదంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన గుర్తు చేశారు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దీనిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, అగ్రనేత హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం రంప చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంతో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు 2026 మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపరేషన్ కగార్‌ను తెరపైకి తీసుకు వచ్చి.. మావోయిస్టులు లక్ష్యంగా వారి ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. దాంతో వేలాది మంది మావోయిస్టులు మరణించారు. వందలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మార్చి నెలాఖరు నాటికి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బండి వ్యాఖ్యలు ప్రాధన్యం సంతరించుకున్నాయి.

## దండకారణ్యం నుంచి ఎపిలోకి నక్సల్స్



విజయవాడ: మావోయిస్టుల కదలికలతో ఏపీలో హై అలర్ట్ కొనసాగుతోంది. అడవిలో నుంచి ఏపీకి వచ్చిన మావోయిస్టుల కోసం భద్రతాబలగాల గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటికే విజయవాడలో 27మంది మావోయిస్టులను అరెస్టు చేసిన పోలీసులు.. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అల్లూరి జిల్లాల్లో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కాకినాడ జిల్లా కొప్పవరంలో ఇద్దరు మావోయిస్టులను అరెస్టుచేశారు. అలాగే ఏలూరులో 15 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అల్లూరి జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌పై ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని పరిణామాలతో మావోయిస్టులు ఏపీకి రావాలని చూస్తున్నారని మహేశ్ చంద్ర తెలిపారు. మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు. మావోయిస్టుల కదలికపై ఇంటెలిజెన్స్ నుంచి రెండు రోజుల క్రితం పక్కా సమాచారం వచ్చిందని చెప్పారు. మావోయిస్టులు ఏపీ నుంచి కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలని చూశారని వెల్లడించారు. అలాగే ఏపీలోని ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ జిల్లాల్లో 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని మహేశ్ చంద్ర తెలిపారు. అరెస్టయిన వారిలో 9 మంది మావోయిస్టులు కేంద్ర కమిటీ సభ్యుడు దేవ్‌జీ అనుచరులుగా గుర్తించామని వెల్లడించారు. మిగిలినవారంతా సౌత్ బస్తర్ జోనల్ కమిటీ సభ్యులు అని పేర్కొన్నారు.

## వైకాపా అధికార ప్రతినిధి కారుమూరు అరెస్ట్

### కూకట్‌పల్లిలో అదుపులోకి తీసుకున్న తాడిపత్రి పోలీసులు

హైదరాబాద్: వైకాపా అధికార ప్రతినిధి కారుమూరు వెంకట్‌రెడ్డిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో తాడిపత్రి పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. వెంకట్‌రెడ్డిపై ఏపీలో పలు కేసులు నమోదయ్యాయి. తిరుమల పరకామణి కేసులో ఫిర్యాదుదారు సతీశ్‌కుమార్ ఈనెల 14న తాడిపత్రి సమీపంలో రైల్వేట్రాక్ పక్కన హత్యకు గురయ్యారు. దీనిపై ఏపీ పోలీసుల దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడంతో పాటు సీఎం చంద్రబాబుపై వెంకట్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. కర్నూలు బస్సు ప్రమాద ఘటన తర్వాత ఓ టీవీ ఛానల్ డిబేట్‌లో రాష్ట్ర ప్రభుత్వం, సీఎంపై వెంకట్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.

# అధైర్యపడకండి...



ఆదిలాబాద్: రైతులు ఎవరూ అధైర్య పడకండి, మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఎల్లవేళలా అండగా ఉంటామని రైతులకు కేటీఆర్ ధైర్యం చెప్పారు. మళ్ళీ బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుంది.. రైతుల సమస్యలు పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని కేటీఆర్ గుర్తుచేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, రైతుల సమస్యలను పరిష్కరిస్తుందని కేటీఆర్ అన్నారు. రైతులు అధైర్య పడకూడదని, రైతులకు అండగా బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేసీఆర్ ఎల్లావేళలా అండగా ఉంటారని అన్నదాతలకు ధైర్యం చెప్పారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని గుర్తుచేశారు. పండించిన పంట కొనే దిక్కులేక, పట్టించుకొనే నాథుడు లేక సంక్షోభంలో చిక్కుకున్న రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. మద్దతు ధర అందక దగాపడ్డ రైతులకు భరోసా ఇచ్చేందుకు పోరుబాట పట్టేందుకు సన్నద్ధమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రాష్ట్రంలో రైతులు పడుతున్న అష్టకష్టాలను ఎలుగెత్తి చాటాలని నిశ్చయించింది. ఇందులో భాగంగా కేటీఆర్ ఆదిలాబాద్ పత్తి మార్కెట్ యార్డును సందర్శించారు. బోథ్ నియోజకవర్గంలోని నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, బాల్క సుమన్, దివాకర్ రావు, కోనేరు కోనప్ప తదితరులు పాల్గొన్నారు.

# నిండుగర్భిణి మృతి

హైదరాబాద్: సంతానం కలగాలని ఐవీఎఫ్ చికిత్స తీసుకుని, కవల పిల్లల కోసం ఆనందంగా ఎదురుచూస్తున్న ఆ దంపతుల జీవితం, కొద్ది గంటల్లోనే విషాదాంతమైంది. కడుపులోనే కవలలు కన్నుమూయడంతో ఆ షాక్‌కు తట్టుకోలేక నిండు గర్భిణి అయిన భార్య కూడా తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది. అయితే ప్రేమగా చూసుకున్న భార్య, కలలుగన్న కవలలు కనుమరుగు కావడంతో ముత్యాల విజయ్ అనే యువకుడి గుండె పగిలిపోయింది. శోకసంద్రంలో మునిగిన ఆ భర్త తన జీవితం ఇక శూన్యమని భావించి, శంషాబాద్‌లోని తమ ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడిన హృదయ విదారక ఘటన ఆ ప్రాంతాన్ని కన్నీటిలో ముంచేసింది. బెంగళూరుకు చెందిన ముత్యాల విజయ్ (40), అతని భార్య శ్రావ్య (35) ఏడాదిన్నర కిందట శంషాబాద్‌కు వలస వచ్చి స్థిరపడ్డారు. విజయ్ ఎయిర్‌పోర్టులో ఉద్యోగం చేస్తున్నాడు. సంతానం లేని ఈ దంపతులు ఐవీఎఫ్ చికిత్స తీసుకోవడంతో భార్య గర్భం దాల్చారు. అందులోనూ కవలలు పెరుగుతున్నారని తెలియడంతో వారి ఆనందానికి అవధులు లేవు. దాదాపు ఎనిమిది నెలల గర్భిణి అయిన శ్రావ్యతో ఆ ఇల్లు సంతోషంతో నిండిపోయింది. కవలల రాక కోసం ఇద్దరూ ఎన్నో ప్రణాళికలు వేసుకున్నారు. అయితే, 16వ తేదీ రాత్రి, శ్రావ్యకు అకస్మాత్తుగా కడుపు నొప్పి మొదలైంది. కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే అత్తాపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు చెప్పిన విషయం ఆ దంపతులకు పిడుగుపాటు లాంటిది. గర్భంలో పెరుగుతున్న కవలలు ఇద్దరూ మృతి చెందారని వైద్యులు ధృవీకరించారు. ఈ వార్త తెలుసుకుని తట్టుకోలేక శ్రావ్య అక్కడే స్పృహ కోల్పోయింది. మెరుగైన వైద్యం కోసం ఆమెను గుడిమల్కాపూర్‌లోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూనే శ్రావ్య తుదిశ్వాస విడిచింది. ప్రేమగా చూసుకున్న భార్య, కలలుగన్న కవలలు కొద్ది గంటల వ్యవధిలోనే దూరమవడంతో భర్త ముత్యాల విజయ్ పూర్తిగా కుంగిపోయాడు. తన జీవితాన్ని ముందుకు నడపడానికి ఉద్దేశించిన నాలుగు ప్రాణాలు కళ్లముందే కనుమరుగు కావడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయారు. ఈ తీరని బాధతో శంషాబాద్‌లోని తమ ఇంట్లోనే విజయ్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. దంపతు మృతితో వారి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# హైదరాబాద్‌లో మరోమారు ఐటి దాడులు

హైదరాబాద్: నగరంలో మరోసారి ఐటీ దాడులు కలకలం రేపింది. ప్రముఖ హోటళ్ల చైర్మన్‌లు, డైరెక్టర్ ఇళ్లలో సోదాలు చేపట్టారు. హైద్రాబాద్ కేంద్రంగా నడుస్తున్న హోటల్స్ బిజినెస్‌పై ఐటీ సోదాలు నిర్వహించారు. మొత్తం 30 చోట్ల ఏకకాలంలో ఇన్కమ్ టాక్స్ అధికారులు సోదాలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగ్ మౌస్, మేహిఫెల్ హోటల్లో యజమానుల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగౌస్ , మేహిఫెల్ హోటల్స్ ప్రతి ఏటా వందల కోట్లు వ్యాపారం చేస్తున్నాయి. ఈ హోటల్స్ ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారుల తనిఖీలు కొనసాగాయి. రాజేంద్రనగర్‌లోని పిస్తా హౌస్ ఓనర్ మహమ్మద్ మజీద్, మహమ్మద్ ముస్తాన్ ఇళ్లల్లో ఐటీ అధికారులు సోదాలు చేసారు. ఈ క్రమంలో రికార్డుల్లో చూపిన ఆదాయం, నిజమైన ఆదాయం మధ్య వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హవాలా, నకిలీ లావాదేవులు, అనుమానాస్పద ట్రాన్సాక్షన్ ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ట్యాక్స్ చెల్లింపులో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. పిస్తా హౌస్ ఓనర్ మజీద్ నివాసంలో ఆరు బృందాలు సోదాలు జరుపుతున్నాయి. పిస్తా హౌస్‌లో పనిచేసే వర్కర్ల ఇళ్లల్లోనూ, వర్కర్లకు కల్పించిన వసతి నివాసాల్లోనూ సోదాలు జరుగుతున్నాయి. వారికి సంబంధించిన ఫోన్లు, కంప్యూటర్లను ఐటీ అధికారులు చెక్ చేశారు. ఫోన్లలో, కంప్యూటర్లో ఉన్న డేటాను ఐటీ శాఖకు సంబంధించిన హ్యాకర్లు విశ్లేషిస్తున్నారు. అయితే పిస్తా హౌస్ అకౌంటెంట్ మాత్రం అందుబాటులోకి రాని పరిస్థితి. బినామీల పేర్లతో ఆస్తులు ఉన్నట్లు ఆరోపణల నేపథ్యంలో వర్కర్ల ఇళ్లలోనూ సోదాలు జరుగుతున్నాయి. సోదాల్లో కీలకమైన డాక్యుమెంట్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కంప్యూటర్ కి సంబంధించిన హార్డ్ డిస్కులు, కీలక పత్రాన్ని సీజ్ చేశారు.

# పి.డి.ఎస్.యు మహాసభలను విజయవంతం చేయండి




సూర్యాపేట నవంబర్ 18 మనసాక్షి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నవంబర్ 26 నిర్వహించే పి.డి.ఎస్.యు జిల్లా 23వ మహాసభలను విజయవంతం చేయాలని ప్రస్తుత, మాజీ పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆహ్వానం సంఘం అధ్యక్షులు డా"కె.రంగారెడ్డి, మాజీ పి.డి.ఎస్.యు నాయకులు లింగంపల్లి భద్రయ్య, ముప్పాని కృష్ణారెడ్డి, పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ1970వ దశకంలో జార్జిరెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పి.డి.ఎస్.యు ఐదు దశాబ్దాల కాలంగా దేశంలో శాస్త్రీయమైన, సమానమైన విద్య విధానం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ మహోజ్వలమైన చరిత్రను నిర్మించిందన్నారు. నేడు దేశంలో ప్రజాస్వామ్యం తీవ్రమైన సంక్షోభ దశలో ఉన్నదనీ, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రోజురోజుకు తీవ్రమైపోతున్నదని అదే విధంగా దేశ పౌరుల భవిష్యత్తు కూడా చాలా ఆందోళనకరంగా మారిపోతుందనీ అన్నారు. మానవ సంబంధాలన్నీ కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే విధానాలకు పాలక ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని అన్నారు. సమానమైన,నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆరోపించారు. నిత్యం స్వదేశీ జపం చేసే భాజపా విద్యను వ్యాపార సరుకుగా మారుస్తూ విదేశీ, ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. విద్యార్థులందరికీ సమానమైన,నాణ్యమైన విద్య అందించడం ద్వారానే సమాజం పురోగతి చెందుతుందని అందుకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో విద్యకు అధిక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల26 తేదీలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఉపాధ్యక్షులు పిడమర్తి భరత్ మాజీ పి.డి.ఎస్.యు నాయకులు గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, వెంక రెడ్డి, నల్గొండ నాగయ్య, దేశోజు మధు, జిలేరు, రమేష్, మహేష్, నవీన్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో 'నషా ముక్త్ భారత్' ప్రతిజ్ఞ

దేవరకొండ, నవంబర్ 18 మనసాక్షి :



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ మాదకద్రవ్య రహిత భారతదేశ ఉద్యమంలో దేవరకొండ పురపాలక సంఘం చురుకైన పాత్ర పోషించింది. పట్టణాన్ని మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ప్రతిజ్ఞా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని సమాజాన్ని మాదక ద్రవ్యాల ఉచ్చు నుంచి కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ సుదర్శన్ మాట్లాడుతూ యువతరం శక్తి సమాజం మరియు దేశం యొక్క అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని అందువల్ల పెద్ద సంఖ్యలో యువత ఈ మాదకద్రవ్య రహిత భారతదేశ ప్రచారంలో పాల్గొనడం అత్యంత అవసరం అని ఉద్ఘాటించారు. ఈ ప్రతిజ్ఞా కార్యక్రమాలలో కమీషనర్ సుదర్శన్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ అర్చన, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సక్రు నాయక్, మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాదా బైనామ ఫైల్స్‌ను త్వరగతిన పూర్తి చేయాలి

## ఆర్డిఓ వేణుమాధవరావు

పెన్ పహాడ్ నవంబర్ 18 మన సాక్షి:



భూభారతి సాదా బైనామా ఫైల్స్ ను త్వరగతిన పరిశీలన పూర్తి చేయాలని ఆర్డిఓ వేణుమాధవరావు అన్నారు . పెన్ పహాడ్ తాసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సూర్యాపేట డివిజనల్ ఆఫీసర్ వేణు మాధవరావు అకస్మికంగా తనిఖీ చేసి సాదా బైనామా భూభారతి ఫైల్స్ ను తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని భూభారతి, సాదా బైనామా పెండింగ్ లో ఉన్న ఫైల్స్ ను త్వరగతిన పరిశీలన పూర్తి చేసి రెవిన్యూ డివిజనల్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించినారు. పలు రకాల పనులపై తాసిల్దార్ కార్యాలయానికి వస్తున్న ప్రజల, ప్రజల సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధారావతు లాలు నాయక్, ఆర్ ఐ రంజిత్ రెడ్డి, అజిజా మున్నిస్ బేగం, సీనియర్ అసిస్టెంట్ రాధ, గ్రామ పాలన అధికారులు యాదగిరి, గురు స్వామి, మధు, దయాకర్, పిచ్చమ్మ, చంద్రకళ, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

గుర్రంపోడు, నవంబర్ 18, మనసాక్షి:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా, గుర్రంపోడు మండలానికి మంజూరైన కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను మంగళవారం మండల తహసీల్దార్ శ్రీనివాస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు సకాలంలో ఆర్థిక సహాయాన్ని పొంది, పెళ్లి ఖర్చులకు కొంత ఊరట పొందవచ్చని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొత్త నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వలిశెట్టి వెంకటయ్య, తగుళ్ల యాదయ్య, ఎరెడ్ల వెంకట్ రెడ్డి, నడ్డి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

## టియు జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి

సూర్యాపేట నవంబర్ 18 మనసాక్షి



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారుల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పట్టణ అధ్యక్షులుగా కట్ట రాజన్న ను నియామకం చేసి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులు 14 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన స్వరాష్ట్రమే ధ్యేయంగా పనిచేసి రాష్ట్రాన్ని సాధించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం, నాలుగు గదుల ఇండ్ల నిర్మాణం, 30 వేల పెన్షన్ సౌకర్యం కల్పించి, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యమకారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యం, ఉద్యమకారులకు 20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు, టి యు జె ఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెపు చంద్రన్న ప్రసాద్, జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ భైరాగి, తెలంగాణ టియు జెఏసి రాష్ట్ర కమిటీ సభ్యురాలు గోనె విజయ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ షరీఫ్, జిల్లా నాయకులు ఎస్, కె సయ్యద్, దయాకర్, ఖమ్మం పాటి లక్ష్మమ్మ, పులుగుజ్జు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

పెన్ పహాడ్ నవంబర్ 18 మనసాక్షి:



విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గూడెపుకుంట తండా లో జరిగినది, గూడెపుకుంట తండా కు చెందిన గుగులోతు రాజు తండ్రి దేవల మంగళవారం పశువులను మేత కొరకు వదిలిపెట్టినారు. పొలములో ఉన్న వరం కు మేతమేస్తూ చుట్టు ఎటువంటి రక్షణ లేని విద్యుత్తు నియంత్రణ ఎర్త్ వైర్లకు పశువు తగలడంతో విద్యుత్ షాక్ తలిగి అక్కడికక్కడే మృతి చెందినది రైతు గుగులోతు రాజు బోరున విలిపిస్తూ అరక దున్నే ఎద్దు మృతి చెందడంతో సుమారుగా 40, 000 నష్టం వాటిలిందని రైతు విలపించారు.

# ఘనంగా శ్రీ భద్రావతి , భావన రుషి స్వామి వార్షిక మహోత్సవం



మేళ్లచెరువు,నవంబర్ 18,మనసాక్షి:

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో గల శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానము సన్నిధిన గల శివ భక్త మార్కండేయ భద్రావతి భావనారుషి మొదటి వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. స్వామివారికి అభిషేకములు, తీర్థప్రసాదములు అందజేశారు.పూజా కార్యక్రమంలను కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ, కొంకపాక ధనుంజయ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు సామిలేటి రంగారావు, ప్రధాన కార్యదర్శి మామిడి కొండలు, కోశాధికారి మిట్టపోలు సాయికుమార్ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మేక మృతి



తుంగతుర్తి, మన సాక్షి , నవంబర్ 18.

తుంగతుర్తి మండల కేంద్రంలో విద్యుత్ షాక్తో బోయిని సైదులుకు చెందిన సుమారు రూ. 15వేల విలువైన మేక మృతి చెందింది. ప్రధాన రహదారిపై ట్రాన్స్ ఫార్మర్కు ప్రమాద సూచికలు, చుట్టూ కంచె లేకపోవడమే దీనికి కారణమని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ విషాదం జరిగిందని బాధితుడు ఆరోపించారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




కంగ్టి, నవంబర్ 18, మన సాక్షి :-

యువత మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎంపిడిఓ సత్తయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కంగ్టిలో ఎంపిపి సమావేశ మందిరంలో మండల సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతలభారిన పడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఏపీవో బస్వరాజ్ , గ్రామపంచాయతీ కార్యదర్శులు మండల సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట నవంబర్ 18 మనసాక్షి

ధాన్యం కొనుగోలు వివరాలను సకాలంలో ట్యాబ్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే ఐ కే పి,పి ఏ సి ఎస్, మెప్మా, ఎఫ్ పి ఓ లకు చెందిన అధికారులు, సిబ్బంది తో ఆయన సమావేశం నిర్వహించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించిన వెంటనే బిల్లులను పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కార్యాలయం లో సమర్పిస్తే వేగవంతంగా రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశమునకు జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, డి సి ఓ ప్రవీణ్ కుమార్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరైనారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ఆర్డిఓ తనిఖీ

పెన్ పహాడ్, నవంబర్ 18, మన సాక్షి:



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ వేణు మాధవరావు పెన్ పహాడ్ మండల తాసిల్దార్ ధారావతు లాలునాయక్ తో కలిసి మండల కేంద్రం లోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆర్డీవో వేణు మాధవరావు మాట్లాడుతూ ధాన్యం కాంటాలలో, ధాన్యం ఎగుమతులలో, రైతులను ఇబ్బంది పెట్టకుండా వేగవంతం పెంచాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. కాంటాలలో ఎటువంటి తేడాలు వేసిన, రికార్డులు సక్రమంగా లేకపోయినా, ఎటువంటి అక్రమాల పాటుపడిన, సట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతివ్యక్తికి సంక్షేమ ఫలాలు

## ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, నవంబర్ 18 మనసాక్షి :

ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాల ప్రయోజనాలను నిర్బంధంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ స్పష్టం చేశారు. మంగళవారం దేవరకొండలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో భారీ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ 250 మంది లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు అందించారు. ఇందులో ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 1 కోటి 18 లక్షల రూపాయల విలువైన చెక్కులు అలాగే షాది ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలకు సంబంధించిన రూ. 75 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కేవలం చెక్కుల పంపిణీ మాత్రమే కాక ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు విద్యా ఆరోగ్య రంగాలలో కూడా ప్రభుత్వం స్పష్టమైన దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం మరింత చురుకుగా వ్యవహరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన ఎంఆర్వోలు హనుమంతు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, జయశ్రీ, హర్షద్ మహమూద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# నడిగూడెం అభివృద్ధి కృషి: కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

**నడిగూడెం నవంబర్ 18,మన సాక్షి:**



నడిగూడెం ప్రధాన వాగు సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టాలి. నడిగూడెం జిపి భవన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నడిగూడెం గ్రామంతో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనంను మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగూడెంకు జిపి భవనం,సీసీ రోడ్లు నిర్మాణంతో పాటు నాలుగు అంగన్వాడి కేంద్రాలకు భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని మరొక అంగన్వాడి సెంటర్ ని కూడా మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయమునకు కావలసిన అవసరాలకు నిధులు కేటాయిస్తానని తెలిపారు. నడిగూడెంలో తేలికపాటి వర్షాలకు కూడ ఎస్సీ బీసీలు కాలనీలు మునుగుతున్నాయని కాలనీలకు ఇబ్బంది లేకుండా చెరువు అలుగుకు సంబంధించిన ప్రధాన వాగుకు శాశ్వత పరిష్కారం చూపుతానని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, ప్రజలందరూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంను ఆదరించాలని కోరారు. భవనాలు లేని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ భవనమును త్వరగా పూర్తి చేసినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు,కాంట్రాక్టర్ పల్లపు శ్రీనివాస్ ను అభినందించారు. అనంతరం పలువురు అధికారులు,పార్టీ నాయకులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్,వేపూరు తిరుపతమ్మ సుధీర్,మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి,ఆర్డీవో సూర్యనారాయణ, పి ఆర్ డిఈ హర్ష, తహాశీల్దారు రామకృష్ణారెడ్డి,ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఏఈ లావణ్య, సింగిల్ విండో చైర్మన్ రాజేష్,స్పెషల్ ఆఫీసర్ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి,మాజీ ప్రజా ప్రతినిధులు, అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్,కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఆపద వస్తే అండగా ఉంటా

**రామసముద్రం, నవంబర్ 18, మనసాక్షి :**



అన్నమయ్య జిల్లా రామ సముద్రం మండలంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పర్యటన చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ బాణా సంచాల నడుమ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టిడిపి రాజంపేట పార్లమెంట్ కోశాధికారి గజ్జల సీతప్ప తండ్రి వెంకటరమణ పై జరిగిన దాడి సంఘటనపై ఎస్సై రమేష్ బాబుతో మాట్లాడటం జరిగింది. దాడి చేసిన వ్యక్తులు పై ఘటన ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ బాబు వెల్లడించారు. మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ తమ కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని ఎల్లవేలలా మీకు అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, సి.నారాయణరెడ్డి,రాజంపేట టిడిపి పార్లమెంట్ యువత ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు(బాబు)గజ్జల సీతప్ప,చిన్నుస్వామి, బాలాజీ, బందెల శివన్న,మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్,వేణు, శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి,లోకనాథ్ రాజు, జైకుమార్, జావేద్,మినికి శ్రీనాథ్ రెడ్డి మహమ్మద్, చాంద్ బాషా, కృష్ణమూర్తి, మణి, ఆదెప్ప, వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ శీనా, మంజు, ఎల్.శివ వెంకటరమణ, రామచంద్ర, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం



**అర్వపల్లి నవంబర్ 18 మన సాక్షి**

యువత మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన వారి ఆరోగ్యం క్షీణిస్తుందని, వారి కుటుంబాలు రోడ్డున పడతాయని అర్వపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అన్నారు. మంగళవారం మాదకద్రవ్యాల వినియోగం వాటి అనర్ధాలపై ప్రజలకు తెలియజేస్తూ వారి చేత ప్రమాణం చేయించారు. గంజాయి, డ్రగ్స్.కో కే న్, నల్ల మందు, ఎలాంటి మత్తు పదార్థాలు కూడా ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్ కలమ్మ, ఫార్మసిస్ట్ అనుష, హెల్త్ అసిస్టెంట్, వీరయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## వయోవృద్ధులను గౌరవించాలి

**అర్వపల్లి నవంబర్ 18 మన సాక్షి**



వృద్ధులను వారి హక్కులను పరిరక్షించాలని మండల అభివృద్ధి అధికారి పల్లపు ఝాన్సీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాసర్ల పాడులో వృద్ధుల హక్కుల అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. వారి అవసరాలు, ఆరోగ్యం, ఆహారం, గురించి కుటుంబ సభ్యులు ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ అందుబాటులో ఉండాలని అన్నారు. కొంతమంది భూములు ఇండ్లు, తమ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత తల్లిదండ్రులను సంరక్షించడం లేదని అన్నారు. అలాంటి వారిపై వారి ఆస్తులను తిరిగి తల్లిదండ్రులకు అప్పగిస్తూ చట్టం సహకరిస్తుందని తెలిపారు. సీనియర్ సిటిజన్ గా వారి సలహాలను ఎప్పటికప్పుడు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ తిరునగర్ గోపి, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ నాయక్, అంగన్వాడీ టీచర్ కవిత, గ్రామస్తులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిజ్ఞ

**అర్వపల్లి నవంబర్ 18 మన సాక్షి**



మత్తు పదార్థాలు, వాటి వినియోగం, తయారీ, వాటి ద్వారా జరిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేస్తే భవిష్యత్తులో యువకులు వాటి నుండి దూరంగా ఉంటారని మండల అభివృద్ధి అధికారి పల్లపు ఝాన్సీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాసర్ల పాడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో , ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల విద్యనుండే మత్తుపదార్థాలు వాటి అనర్థాలను పిల్లలకు తెలియజేస్తే కాలేజీ తో పాటు ఉన్నత చదువులు చదువుకునే సమయంలో, వాటిపై పూర్తి అవగాహన ఉంటుందని అన్నారు. యువత పై దేశ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరునగరు గోపి, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ నాయక్, ఉపాధ్యాయులు, దారం నాగరాజు, దెబ్బేటి యాదగిరి, దండుగల ఎల్లయ్య, యాదగిరి, వెంకన్న, రాము పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ




**దేవరకొండ , నవంబర్ 18 మన సాక్షి :**

మానవ సేవే మాధవ సేవగా భావించే జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు దేవరకొండలో మంగళవారం నాడు విశిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక దేవరకొండ టీజీఎస్ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఒకరోజు మాసివ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ ను దిగ్విజయంగా పూర్తి చేశారు. సమాజానికి సేవ చేయడమే కాక సామాజిక రుగ్మతలపై పోరాడేందుకు ఈ సందర్భంగా విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. యువతను పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని ఈ మహమ్మారిపై యుద్ధం ప్రకటించాలని వాలంటీర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో భాగంగా డిపో ఆవరణను వాలంటీర్లు శుభ్రం చేసి పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచారు. పలువురు ప్రముఖులు వాలంటీర్లను అభినందించారు. ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ సంచాలకులు ఆర్. సైదానాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్ఎస్ఎస్ సేవలను కొనియాడారు. యంగ్ ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి. మద్దిలేటి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను పెంచుకోవాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ డిపో మేనేజర్ సైదులు మరియు ఎక్సైజ్ ఎస్ఐ నరసింహ తమ వంతు సహకారాన్ని అందించారు. బాయ్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రమేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణను దేశసేవ భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులైన జయప్రకాశ్, వి. నర్సింహా, కవిత, సుచరిత పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

**గుర్రంపోడు, నవంబర్ 18, మన సాక్షి:**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి ,నేషనల్ సాయి క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులను గుర్రంపూడ్ ఎస్సై మధు అభినందించారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై మధు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి మాట్లాడుతూ, జాతీయ స్థాయి క్రీడలకు తమ పాఠశాల నుండి విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడలకు పాఠశాల యాజమాన్యం ఎప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. అనంతరం, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఎస్సై మధు, ప్రిన్సిపాల్ రాగిణి , ఉపాధ్యాయ బృందం సభ్యులు ,సత్యనారాయణ బహుమతులు అందజేశారు.


## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా రైతు వేదిక



**తుంగతుర్తి , మన సాక్షి , నవంబర్ 18.**

తుంగతుర్తి మండల కేంద్రంలోని లక్షలు ఖర్చు చేసి నిర్మించిన తుంగతుర్తి రైతు వేదిక అధికారుల నిర్లక్ష్యంతో పశువుల కొట్టాన్ని తలపిస్తుంది. గొర్రెలు, మేకలు, బర్రెలు, వేదికగా మారడంతో పాటు తలుపులు ధ్వంసం అయ్యాయి శిథిలావస్థకు చేరిన ఈ వేదిక అసాంఘిక కార్యకలాపాలకు, మందు బాబులకు నిలయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ యొక్క రైతు వేదికను సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే అందుబాటులోకి తేవాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ



**గుర్రంపోడు, నవంబర్ 18, మన సాక్షి:**

గుర్రంపోడ్‌లోని లిటిల్ చాంపియన్స్ పాఠశాలలో మంగళవారం మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జ్ ఉపాధ్యాయులు కదారి స్వామి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, ఇరిగి సుధాకర్, బుషిపాక నరేష్, పరిమళ, చంద్రకళ, రమాదేవి జిని, హసీనా, దివ్య, జ్యోతి, సుబి, సోనాలి, దివ్య, అఖిల, రేణుక, నవీన్, మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**శేరిలింగంపల్లి,నవంబర్ 18,మన సాక్షి:**



ప్రజలందరి భాగస్వామ్యంతోనే చెరువులకు పునరుజ్జీవనం కల్పిస్తామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ పరిరక్షణ చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మానవ హారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, టిపిసిసి మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్ సామ రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసి చెరువులను పునరుద్ధరించనున్నామన్నారు. పర్యావరణానికి చెరువలే ఆదరువు అని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు చెరువు తల్లి లాంటిదని అభివర్ణించారు. చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని, చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి ,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షులు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని , చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించాలి

**తుర్కపల్లి, నవంబర్ 18 మన సాక్షి :**



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జాలుబాయి కట్ట వద్ద ఉన్న ట్రాన్స్ఫారం ఓవర్ లోడ్ అవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నామని మండల సబ్ స్టేషన్ ఏ ఈ కి వినతి పత్రాన్ని అందజేశారు .
ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ట్రాన్స్ఫారం సామర్థ్యం సరిపోక పంటల సాగుకు విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతోందని, వెంటనే కొత్త ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసి సామర్థ్యాన్ని పెంచాలని ఏఈ బిక్షపతిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తడ్కల్ పాఠశాలలో సి ఎం ఓ తనిఖీ

**కంగ్టి, నవంబర్ 18, మన సాక్షి :-**



కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో జడ్పిహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలను సీఎంఓ వెంకటేశం, జిఈసిఓ సునీత కన్నా మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థుల బోధించే తీరు ఉపయోగించే వర్క్ షీట్స్ పరికరాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలు ప్రత్యేక అవసరాలు సిడబ్ల్యూఎస్ఎన్ గల విద్యార్థుల తరగతి పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి తులసి రామ్ ,జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు అంజన,ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్, ఉపాధ్యాయులు అర్షద్, ప్రమోద్, శ్రీవాణి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్

## జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య

**తుంగతుర్తి ,నవంబర్ 18 మనసాక్షి**



వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య కోరారు. మంగళవారం మండల పరిధిలోని వెంపటి, వెలుగుపల్లి గ్రామాల్లో ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులను కలిసి ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.
ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు.
నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారిని ప్రమిత పతంజలి ఆయిల్ పామ్ మేనేజర్ వి శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్, శ్రీనివాస్, యుగేందర్, క్షేత్ర సహాయకులు రమేష్ భద్రాచలం, నాగరాజు, సందీప్ అశోక్, శివశంకర్, కరుణాకర్,లింగయ్య, సురేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.అనంతరం ఏ గ్రామాల్లో సాగుతున్న ఆయిల్ పామ్ తోటలను సందర్శించి రైతులకు సూచనలు సలహాలు అందజేశారు.

## పేదల కోసం పోరాడేది సీపీఐ: పల్లా వెంకట్ రెడ్డి

**దేవరకొండ, నవంబర్ 18,, మన సాక్షి:**



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భవించి 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే శతాబ్ది ముగింపు బహిరంగ సభను లక్షలాది మందితో జయప్రదం చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీపీఐ శతాబ్ది జాతా మంగళవారం దేవరకొండ చేరుకోగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జాతా నాయకులు బాల నర్సింహా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కే శ్రీనివాస్‌లకు సన్మానం చేశారు. భారీ బైక్ ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సభలో పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటగా గర్జించిన పార్టీ సీపీఐ అని గుర్తు చేశారు. వందేళ్ల ప్రస్థానంలో బ్రిటిష్ ప్రభుత్వ నిషేధాలను, నిర్బంధాలను ఎదుర్కొని కార్మిక, కర్షక, ప్రజా సంఘాలను నిర్మించి అనేక పోరాటాలు చేసిందన్నారు. భూమి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో సీపీఐ పాత్రను ఆయన వివరించారు. అనేక సంస్కరణలు కార్మిక సంక్షేమ చట్టాలను సాధించింది కమ్యూనిస్టు పార్టీయేనని చెప్పారు. నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల సాధనలో సింగరేణి పరిరక్షణలో సీపీఐ పోరాడిందని గుర్తు చేశారు. సీపీఐ నాయకులు బాల నర్సింహా, నెల్లికంటి సత్యం, పల్లా నర్సింహా రెడ్డిలు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, జిల్లా నాయకులు పల్లా దేవేందర్ రెడ్డి, తూం బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీఠాధిపతుల సమావేశం

**మదనపల్లి, నవంబర్ 18, మన సాక్షి:**



అన్నమయ్య పీఠం ఆధ్వర్యంలో 108 మంది పీఠాధిపతులతో భారీ ధార్మిక సమ్మేళనం తిరుమల శ్రీవారి భక్తుల సమస్యలపై జాతీయ స్థాయిలో చర్చ, పరిష్కారాలకు దిశానిర్దేశం చేశారు. అన్నమయ్య పీఠం ఆధ్వర్యంలో మంగళ వారం తిరుపతిలో నిర్వహించిన జాతీయ హిందూ ధార్మిక సమ్మేళనం విశేష ఆకర్షణగా నిలిచింది. దేశవ్యాప్తంగా 108 మంది పీఠాధిపతులు, ఆచార్యులు, ధార్మిక నేతలు ఈ మహాసభకు హాజరై తిరుమల శ్రీవారి భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను విస్తృతంగా చర్చించారు. సమ్మేళనంలో భక్తుల సేవల మెరుగుదల, దర్శన వ్యవస్థ సౌకర్యాలు, వసతి సమస్యలు, ధార్మిక ప్రచారం, సనాతన సంప్రదాయాల రక్షణ వంటి కీలక అంశాలపై పీఠాధిపతులు విలువైన సూచనలు చేశారు. తిరుమల ప్రపంచానికి ఆధ్యాత్మిక కేంద్రం కావడంతో భక్తులకు నిరంతరాయ సేవలు అందించడంలో సంబంధిత సంస్థలు మరింత శ్రద్ధ చూపాలని సమ్మేళనం ఏకగ్రీవంగా అభిప్రాయపడింది. అన్నమయ్య పీఠం ప్రతినిధులు మాట్లాడుతూ భక్తులే భగవంతుని బలం. వారి సమస్యలు పరిష్కరించడం మా ధర్మమని పేర్కొన్నారు. తిరుమలలో భక్తుల ప్రవాహం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, సేవలను ఆధునికీకరించడం, పారదర్శకతను పెంపొందించడం అవసరమని పీఠాధిపతులు సూచించారు. సమ్మేళనం చివరలో తీర్మానాలను విడుదల చేస్తూ, భక్తుల సంక్షేమానికి, సనాతన ధర్మ పరిరక్షణకు అన్నమయ్య పీఠం దేశవ్యాప్తంగా పీఠాధిపతులతో కలిసి నిరంతరం కృషి చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మహాసభ విజయవంతం కావడంతో తిరుపతి ప్రాంతం మరొకసారి ఆధ్యాత్మిక చైతన్యంతో కళకళలాడింది. సర్పంచ్ ఈశ్వర్ ,శెట్టి భాను ప్రకాష్ రామయ్య, విఠలం రమణ, అక్క గార్ల పూజారి శ్రీరాములు, శంకరప్ప, కోలాటం గురువు భవాని ప్రసాద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ -2 ఉద్యోగం సాధించిన మమత

**తుర్కపల్లి, నవంబర్ 18 మన సాక్షి :**



తుర్కపల్లి మండలం సంగ్య తండాకు చెందిన దిరావత్ సర్వన్ నాయక్ కుమార్తె దిరావత్ మమత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఎం.హెచ్.ఎస్.ఆర్.బి మెడికల్ బోర్డు విడుదల చేసిన మెడికల్ డిపార్ట్మెంట్ గ్రేడ్ 2 పోస్టుల ఫలితాల్లో అద్భుత ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది.గిరిజన వర్గానికి చెందిన ఈ ప్రతిభావంతురాలు సాధించిన విజయంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మండల ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు...

## రంగంపేటలో ఘనంగా సహకార వారోత్సవాలు


**కొల్చారం, నవంబర్ 18, మన సాక్షి:**



రైతుల సంక్షేమం కోసమే సహకార సంఘాలు ఏర్పాటు అయినట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రంగంపేట ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్ అధ్యక్షతన జరిగిన సహకార వారోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘంలో విత్తనాల విక్రయం నుండి పండిన పంట విక్రయించే వరకు రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది అన్నారు. గతంలో సహకార సంఘాలు కేవలం రుణ పంపిణీకి మాత్రమే పరిమితం అయ్యేవని కానీ ప్రస్తుతం సహకార సంఘాలలో విత్తనాలు ఎరువులు పురుగుమందులు విక్రయం పండిన పంటను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొన్ని మిల్లులకు పంపడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సహకార సంఘాలు బలోపేతం అవుతున్నాయని లాభాల బాట పడుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.సందర్భంగా చైర్మన్ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్ మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు రైతుల సహకారంతో గతంలో కోటి 20 లక్షల టర్నోవర్ ఉన్న సహకార సంఘాన్ని ఐదున్నర కోట్ల వరకు పెంచినట్లు సహకార సంఘాన్ని నగదు నిల్వ ఉండేలా అభివృద్ధి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు మల్లేశం, సీఈవో నవీన్ జిల్లా సహకార అధికారి కరుణాకర్ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి, సహకార సంఘం డైరెక్టర్లు ప్రవీణ్ రెడ్డి,గంగులు, పెంటయ్య, ఆకుల రమేష్, విశ్రాంత తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి సంగాయపేట మంజీరా రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజీవీబీలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**దేవరకొండ నవంబర్ 18 మనసాక్షి :**



దేవరకొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీవీబీ లో ఖాళీగా ఉన్న రెండు అసిస్టెంట్ కుక్స్ పోస్టులను భర్తీ చేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎంఈఓ మాతృనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు తమ దరఖాస్తులను దేవరకొండ ఎంఆర్సి ఎంఈఓ కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు తప్పనిసరిగా ఏడవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి అన్నారు. అలాగే ఏడవ తరగతి ఉత్తీర్ణత పత్రాలు మార్కుల మెమోతో పాటు వంటల్లో అనుభవం కలిగిన ధ్రువపత్రాలను కూడా దరఖాస్తుతో పాటు జత చేయాలని ఎంఈఓ మాతృనాయక్ సూచించారు.

## పంచాయతీ ఎన్నికల పై బీజేపీ ఫోకస్

**కరీంనగర్ నవంబర్ 18, మనసాక్షి:**



డిసెంబర్ లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ప్రధానంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా సర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకోవమే లక్ష్యంగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే గ్రామాల వారీగా సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై సర్వేలు చేయిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎన్నికలను పార్టీ క్యాడర్ ను సమాయత్తం చేసేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా నేడు బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని మధువన్ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు, సోషల్ మీడియా వారియర్స్ తో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. హుజూరాబాద్ లో జరగబోయే పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. మరోవైపు ఈ సమావేశాన్ని దృష్టిలో ఉంచుకుని హుజూరాబాద్ పట్టణంలో కాషాయ శ్రేణులు పెద్దఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పట్టణ కూడళ్లలో కాషాయ జెండాలతో అందంగా అలంకరణ చేశారు. దీంతో హుజూరాబాద్ పట్టణం కాషాయమయమైంది.ఈ సమావేశంలో ప్రధానంగా రెండు అంశాలపై బండి సంజయ్ చర్చించనున్నారు. ఒకవైపు పంచాయతీ ఎన్నికలకు క్యాడర్ ను సిద్ధం చేస్తూనే మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టేందుకు యాక్షన్ ప్లాన్ ను కూడా ప్రకటించనున్నారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనా విజయోత్సవాల పేరుతో ఉత్సవాలు నిర్వహించేందుకు సిద్ధమవుతుండగా, అందుకు భిన్నంగా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు జరిగిన అన్యాయాలపై కరపత్రాలను రూపొందించి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని భావిస్తున్నారు. దీనికి సంబంధించిన కార్యాచరణను రేపటి సమావేశంలో ప్రకటించనున్నారు.

## చెడు వ్యసనాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

**రుద్రూర్,నవంబర్ 18,మన సాక్షి:**




యువత చెడు వ్యసనాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ సాయన్న సూచించారు. రుద్రూర్ మండల కేంద్రంలోని ఆహార సాంకేతిక కళాశాలలో మంగళవారం ఎస్సై సాయన్న గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కల్పించారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయన్న మాట్లాడుతూ.. యువకులు గంజాయి, మాదకద్రవ్యాల వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, పోలీసు సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**శేరిలింగంపల్లి,నవంబర్ 18,మన సాక్షి:**

నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీ లో రూ. 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులకు మంగళవారం కార్పొరేటర్లు హమీద్ పటేల్,నార్నె శ్రీనివాస్ రావులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ముగిసిన ఖో-ఖో క్రీడా పోటీలు

**నారాయణపేట టౌన్, నవంబర్ 18, మన సాక్షి :**



నారాయణపేట జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖో -ఖో అండర్ 17 సంవత్సరాల బాలబాలికల ఖో -ఖో పోటీలు, ఎంపికలు మంగళవారం జిల్లా కేంద్రము సమీపం లోని సింగారం కూడలి దగ్గర ఉన్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల ఆవరణలో జరిగాయి. జిల్లాలోని 13 మండలాల నుండి దాదాపు 280 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారనీ ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు బుధవారం నాగర్ కర్నూల్ లో జరుగు ఉమ్మడి జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొంటారని జిల్లా ఎస్జీఎఫ్ ఆర్గనైజర్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా విద్య శాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ ఈ ఖో -ఖో క్రీడా పోటీల ద్వారా విద్యార్థులు స్పీడ్, చురుకుదనం తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలను చాలా ముందుకు తీసులకెళ్లాడానికి అనేక రకాల కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. బహుమతి ప్రధానోత్స కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ పాల్గొని ఖో ఖో పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్య క్రమంలో ఆర్టిఏ బోర్డు మెంబర్ పోషల్ రాజేష్, ఎస్ జి ఎఫ్ మాజీ సెక్రటరీ నర్సిములు పి.డిలు అనంతసేన, కథలప్ప,సాయినాథ్, రవికుమార్, వెంకటేష్,విష్ణువర్ధన్ రెడ్డి, ఈశ్వర్, నర్తింపహడ్డి రాజశేఖర్, పారిజాత, రూప, రాజేశ్వరి, పరంజ్యోతి, కృష్ణవేణి, సౌమ్య గణేష్, చక్రవర్తి లు పాల్గొన్నారు.

## కొండాపూర్ లో స్ట్రీట్ లైట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**శేరిలింగంపల్లి,నవంబర్ 18,మన సాక్షి:**



కొండాపూర్ డివిజన్ పరిధిలోని జాగృతి కాలనీలో రూ.2 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా ఏర్పాటు సెంట్రల్ లైటింగ్ ( విభాగీ వీధి దీపాలను ) కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వీధి దీపాల ఏర్పాటు ద్వారా కాలనీ వాసులకు రోడ్డు పై వెళ్లే వాహనాలకు చీకటి సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా విధి దీపాలు దోహదపడతాయని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. రాత్రి సమయంలో వాహన దారులకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తోడ్పడుతాయి అని,అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కొండాపూర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్ డీఈ కవిత, నాయకులు కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలి

**కరీంనగర్ నవంబర్ 10, మన సాక్షి:**



రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని బీజేపీ నాయకులు కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరారు. మంగళవారం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆద్వర్యంలో కాశాయబృంధం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కలిసి పలు అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు.

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు కరీంనగర్ నగరపాలక సంస్థ సమస్యలతో పాటు కుంటుపడ్డ నగర అభివృద్ధి, 15 ఫైనాన్స్ నిధులు, డంపుయార్డు ప్రక్షాలనకు నిధుల విడుదల, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ తదితర అంశాల పై మనోహార్ లాల్ ఖట్టర్ కు వివరించి వాటి పరిష్కారం కొసం కృషి చేయాలని కోరారు. ఈ సంధర్బంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థలో పలు రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ లో పాలకవర్గం లేకపోవడంతో 15 ఫైనాన్స్ నిధులు విడుదల కాక నిరంతరంగా జరగాల్సిన నగర అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నగరపాలక సంస్థ అభివృద్ధి కి ఎలాంటి నిధులు రాక అభివృద్ధి కార్యక్రమాలు జరగక నగర ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని వివరించినట్లు తెలిపారు. నగరంలో డంపుయార్డు సమస్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీ మేరకు డంపుయార్డు ప్రక్షాలనకు తగిన నిధులను విడుదల చేసి... స్థానిక ప్రజల సమస్యలను తీర్చాలని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో ప్రజలు ఎదుర్కుంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేలా చొరవ తీస్కోవాలని కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రూ.40 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**శేరిలింగంపల్లి,నవంబర్ 18,మన సాక్షి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గౌలిదొడ్డి హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ నుండి జయభేరి సహస్ర వరకు రూ.40.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు మంగళవారం ఎమ్మెల్యే గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌలిదొడ్డి ప్రాంతంలోని హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ వద్ద వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు.ఐటీ కారిడార్ ప్రాంతంలో జనాభా మరియు రహదారి విస్తరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, మౌలిక వసతుల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ నిర్మాణం పనుల పూర్తయ్యిన తర్వాత గౌలిదొడ్డిలో నీటి నిల్వ సమస్య గణనీయంగా తగ్గి ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ ,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ శిరీష , ఏ ఈ రషీద్,సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్ ,ప్రసాద్, కిషన్,కృష్ణ, శ్రీశైలం,శ్రీను,డివిజన్ నాయకులు, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి రోడ్డుకు మరమ్మతులు



**వెల్దండ,నవంబర్ 18,మన సాక్షి:**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సిలోని బావి తండకు వెళ్లే రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడి రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. పోతేపల్లి నుండి సిలోని భావి తండా వరకు సహృదయంతో స్పందించిన అంజి మాస్టర్ తన సొంత ఖర్చులతో మంగళవారం మరమ్మతులు చేయించారు. గ్రామ ప్రజలకు రైతులకు రాకపోకలకు ఇబ్బంది ఉన్న విషయాన్ని రైతులు అంజి మాస్టర్ దృష్టికి తీసుకుపోగా, స్పందించిన అంజి మాస్టర్ రోడ్డుకు మరమ్మతులు చేయడంతో రైతులు, గ్రామస్తులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోతేపల్లి మాజీ సర్పంచ్ చిన్న సైదయ్య, లచ్చిరాం నాయక్, బాలు యాదవ్, శివ నాయక్, తుకారం నాయక్ నాయక్, కృష్ణయ్య, లింగం, సాయిలు, శివ యాదవ్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు రైతులు

**కొడంగల్,నవంబర్ 18,మన సాక్షి:**



కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం పరిధిలో గల నీటూర్ , గ్రామా రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబాయ్యా గౌడ్ మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు గిట్టుబడి ధర కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పి ఎస్ సి ఎస్ సెంటర్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని వాటిని సద్వినియోగం పరుచుకోవాలని అన్నారు. ప్రభుత్వం కింటలుకు మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకం 2369 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. వరి ధాన్యం తీసుకువచ్చే రైతులు తేమ శాతం వచ్చే విధంగా చూసుకోవాలని తేమశాతం ఉంటేనే గిట్టుబడి ద్వారా లభ్యమవుతుందని తెలిపారు. ధాన్యం తీసుకువచ్చే రైతుల కోసం అన్ని రకాల ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు ఎవరు ఇబ్బందులకు గురి కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. రైతులు పండించే వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని గిట్టుబాటు దారతోపాటు సన్న రకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ కూడా ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబాయ గౌడ్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఏ ఈ ఓ శ్రీదేవి ,రాజేందర్ రెడ్డి, శివరాజు, కురువ రాములు, నర్సప్ప, గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ ధర్నా

**కరీంనగర్ నవంబర్ 18,మన సాక్షి:**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పత్తి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం పత్తి రైతులను ఆదుకోవాలని కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ పత్తి విక్రయాలకు సీసీఐ అనేక కొర్రీలు పెట్టిందని, వీటి గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో తాను సివిల్ సప్లయ్ మినిస్టర్‌గా పని చేసినపుడు దొడ్డ వడ్లు తీసుకోమని కేంద్రం కొర్రీలు పెడితే రాష్ట్ర కేబినెట్ మొత్తం 11 రోజులు ఢిల్లీలో ఉండి సమస్యను పరిష్కరించామని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఢిల్లీ వెళ్లి సీసీఐతో కొట్లాడి రాష్ట్ర రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పత్తి అమ్ముకోకుండా మిల్లర్లు కొనకుండా సీసీఐ అనేక కొర్రీలు పెట్టిందని, ఈ కారణంగానే జిన్నింగ్ మిల్లులు మూత పడ్డాయని అన్నారు. సీసీఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోళ్లు సరిగ్గా జరిగేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతుల పక్షాన తమ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల పత్తి బస్తాలు మోసుకుంటూ కలెక్టరేట్‌కు వచ్చారు. మెయిన్ గేటు వద్ద గంటపాటు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు మాజీ ప్రజాప్రతినిధులు పిల్లి మహేష్, తిరుపతి నాయక్, జింక సంపత్, అస్మాత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం



**వెల్దండ,నవంబర్ 18,మన సాక్షి:**

వెల్దండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కలువ సుజాత ను వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మిరుదొడ్డి శ్యాంసుందర్,ఉప్పు ఆంజనేయులు, నారాయణ, వెంకటయ్య, మాజీ ఎంపిటిసి కాడురామ్ నాయక్, మాజీ సర్పంచ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను దరిచేరనీయం

**నారాయణపేట టౌన్, నవంబర్ 18, మన సాక్షి :**



మాదక ద్రవ్యాలను దరిచేరనియమని నారాయణ పేట మండలం జాజపూర్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం ప్రభుత్వము, మహిళలు, పిల్లలు, వికలాంగులు, సీనియర్ పౌరుల విభాగము ఆదేశానుసారంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ 2025 నవంబర్ 18 మాద కద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడరాదని అలవాటు పడి నచో శరీరంలో ఊపిరితిత్తు లు గుండె మరి ఇతర భాగా లు ఆరోగ్యం పాడవుతుందని అన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియ జేశారు. నారాయణపేట పేట్ రూరల్ ఎస్సై రాముడు మాట్లాడుతూ మాదకద్ర వ్యమైనటువంటి పొగాకు సిగరెటు ఆల్కహాలు గంజాయి జర్దా వాడినచో విద్యార్థుల యొక్క ఆరోగ్య ము బాగా దెబ్బతింటుందని కాబట్టి అందరూ మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడినచో ఆ సమాజం తిరో గమనంలో ప్రయాణిస్తుందని అన్నారు. అలాంటి చోట సామాజిక మానసిక శారీరిక అనారోగ్యాలు తలెత్తుతా యని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్ నర్సింలు నరసింహ నిర్మల శిరీష శశిరేఖ ప్రతాప్ మాణిక్యప్ప మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**ఖమ్మం, నవంబర్ 18,మన సాక్షి:**



ఖమ్మం,కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం డిఆర్ఓకి, ఎక్సైజ్ సూపర్డెంట్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ లకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొండల సత్యనారాయణ, దుసరి శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించాల్సిన రు. 13 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, గీత వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం, ఆధునికరణ వన పెంపకానికి పది ఎకరాల భూమిని కేటాయించాలని వారు పేర్కొన్నారు.గీత వృత్తిదారులందరికీ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయాలన్నారు. రాష్ట్రంలోని గీత సహకార సంఘాలన్నిటికి సహకారం అందించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలనిఅమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా నాయకులు చేబ్రోలు ఇంద్రసేన, పరికపల్లి శ్రీను, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ జోన్, ఖోఖో పోటీలకు ఎంపిక



**భీంగల్, నవంబర్ 18,మన సాక్షి:**

భీంగల్ లోని కృషి హై స్కూల్ నందు భీంగల్ అర్బన్ జోన్, ఖోఖో 17 సంవత్సరాలు 14 సంవత్సరాల బాలబాలికల ఎంపికలు నిర్వహించడం జరిగింది.ఈ ఎంపికైన 17 సంవత్సరాల బాలబాలికల కోకో జట్టు రేపు పిప్రి లో జరగబోయే జిల్లా స్థాయి టోర్నమెంట్లో భీంగల్ అర్బన్ జోన్ జట్టు పాల్గొనబోతుందని భీంగల్ అర్బన్ జోన్ ఇంచార్జ్ సెక్రెటరీ సదమస్తు రమణ తెలియజేశారు. మరియు ఈ యొక్క కార్యక్రమంలో కృషి స్కూల్ కరస్పాండెన్స్ శ్రీ రవీందర్ రెడ్డి గారు పాల్గొని క్రీడాకారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భీంగల్ అర్బన్ జోన్ ఇన్చార్జ సెక్రెటరీ సదమస్తుల రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు అభిషేక్ రాజాశేఖర్, లింగం, గంగాధర్, ప్రశాంత్, సునీల్ ,విశాల్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యం కోసం పోలీసుల కళా ప్రదర్శనలు

### ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల, నవంబర్ 18,మన సాక్షి:**



జగిత్యాల జిల్లా ప్రజల్లో సామాజిక అంశాల పైహా చైతన్యం పెంపొందించేందుకు పోలీసులు నిరంతరం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. 2016 ను%శీ%డి జగిత్యాల పోలీస్ కళా బృందం జిల్లా వ్యాప్తంగాప్రజలకు చేరువ అవుతూ, మానవ విలువలు, అభివృద్ధి, మూఢ విశ్వాసాల, మత్తు వ్యసన నిర్మూలన, చట్టాలపై అవగాహన, సైబర్ భద్రత, మహిళా భద్రత, ట్రాఫిక్ నియమాలు వంటి అంశాలపై పాటలు-నృత్యాల రూపంలో ప్రభావవంతమైన సందేశాలను అందించడం జరుగుతుంది. పోలీస్ కళా బృందం ద్వారా గడిచిన 10 నెలల కాలంలో 150 అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది.గ్రామీణ ప్రాంతాల్లో పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో పోలీసు కళ బృందం ముందుంటోంది అన్నారు. గ్రామాలు, మండలాలు, జిల్లా కేంద్రాల్లో ప్రతిరోజూ నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో పోలీస్ కళా బృందం తమ ప్రదర్శనల ద్వారా ప్రజల్లోమంచి సందేశాలు చేరవేస్తూ మంచి స్పందనను పొందుతున్నారు. ఈ విస్తృత అవగాహన కార్యక్రమాల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆలోచనా విధానంలో, సామాజిక వ్యవహారాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది అని మూఢ విశ్వాసాలు తగ్గుముఖం పడుతున్నాయని ఎస్పి అన్నారు

## భర్త మృతి పై అనుమానం..!

**రుద్రూర్, నవంబర్ 18,మన సాక్షి:**



భర్త పై అనుమానంతో మృతదేహాన్ని పూడికతీత సంఘటన రుద్రూర్ గ్రామంలో చోటు చేసుకుంది.రుద్రూర్ ఎస్సై సాయన్న తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రూర్ మండలంలోని ఆర్ఎస్సీ కాలనీకి చెందిన మేతరి సాయిలు (ట్రాక్టర్ డ్రైవర్) అను వ్యక్తి రెండు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గత పది రోజుల కిందట మృతి చెందాడు. మృతుడు సాయిలు మొదటి భార్య శోభ మరణించగా, కోటగిరి గ్రామానికి చెందిన రెండవ భార్య బొర్ర సాయవ్వతో వివాహం జరిగింది. వీరికి ఒక కూతురు ఉంది. తన భర్త సాయిలు మృతి చెంది అంత్యక్రియలు చేసిన విషయం తనకు సమాచారం ఇవ్వలేదని, తన భర్త మృతిపై గైని పెద్ద సాయిలు, గైని శివలీల, గైని పోచమ్మల పై అనుమానం ఉందని రెండవ భార్య బొర్ర సాయవ్వ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు. మృతుడు సాయిలు రెండవ భార్య బొర్ర సాయవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మంగళవారం మృతుడు సాయిలు మృత దేహాన్ని పూడిక తీయించి తహశీల్దార్ తారాబాయి,డాక్టర్ల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించి, నిజామాబాద్ ఫోరెన్సిక్ వారికి పంపడం జరిగిందని ఎస్సై సాయన్న వెల్లడించారు.

# ప్రతి ఒక్కరు యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్‌గా పనిచేయాలి

## డ్రగ్స్ నిర్మూల కొరకు కృషి చేయాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట టౌన్,నవంబర్ 18, మన సాక్షి :**



నషా ముక్తా భారత్ అభియాన్ ఐదేళ్ల పూర్తి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరం కృషి చేద్దామని అన్నారు. ప్రజలు ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి పౌరుడు, ముఖ్యంగా ప్రతి పోలీసు, యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారం అవుతుందని చెప్పారు. ఈ అలవాటు వ్యసనంగా మరి వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాదు కుటుంబం, సమాజం మొత్తాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. యువత భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, రవాణా చేస్తున్న, అమ్మిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారంఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రతి పోలీసు, ఇకనుండి యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. పోలీసులు స్కూల్స్, కాలేజీలలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు

డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ, డ్రగ్ రహిత జిల్లా కొరకు అందరు పాటుపడాలని కోరారు. మాదకద్రవ్యాల నివారణలో పోలీసు%–%ప్రజల భాగస్వామ్యం కీలకమని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హాక్, డిఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సిఐ శివ శంకర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, నరేష్, సురేష్, పురుషోత్తం, సునీత, పోలీస్ సిబ్బంది, డిపిఓ స్టాప్ తది తరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్,చెత్త సమస్య పరిష్కారం చేయాలి

**ఖమ్మం, నవంబర్ 18,మన సాక్షి:**



ఖమ్మం నగరంలోని ఐదు లక్షల మంది నుంచి చెత్త సేకరించి పంపిస్తున్న దానావాయిగూడెం డంపింగ్ యార్డ్ కు శాశ్వత పరిష్కారం చూడాలని సిపిఎం, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం దానావాయిగూడెం డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ నగరం మధ్యలో డంపింగ్ యార్డ్ వుండటం వల్ల రాపర్తి నగర్, బీసీ, కాలనీ, రమణగుట్ట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఏరియా అంతా దుర్వాసన వస్తుంది అని, ప్రధానంగా చెత్త కాలపెట్టినప్పుడు ఆ పోగ ఫలితంగా అనారోగ్యం సమస్యలు వస్తున్నాయి అని ఆరోపించారు. జీర్ణకోశం మరియు తీవ్రంగా దగ్గు తో ఆ ప్రాంతం ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని ఆరోపించారు. గత మంత్రి డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుండి మార్పు చేస్తామని చెప్పారు అని, ఇప్పుడు కొత్తగా వచ్చిన మంత్రి కూడా డంపింగ్ యార్డ్ స్థలం మార్పు చేస్తామని కేవలం హామీలు మాత్రమే ఇస్తున్నారు అని ఆరోపించారు. ఈ సమస్య కు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు, మంత్రులు భాధ్యత తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. మరోవైపు చెత్త ను శుద్ధిచేసే బయోమైనింగ్ ప్రక్రియ ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో డంపింగ్ యార్డ్ చెత్త సమస్యకు పరిష్కారం చేయకపోతే బైపాస్ రోడ్ దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఏ, జబ్బర్, ఎస్.కె, మీరా సాహెబ్, ఎస్.కె, నాగులు మీరా, భుక్యా శ్రీనువాసురావు, బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, గాలి వెంకట్రాది, ఎస్.కె, ఇమామ్, రవీంద్ర, సిహెచ్, భద్రం , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మక్తల్‌లో సివిల్ కోర్ట్ భవనాన్ని త్వరితగతిన ప్రారంభించాలి



**నారాయణపేట టౌన్ నవంబర్ 18,మన సాక్షి :**

మక్తల్ లో పునరుద్ధరించబడిన సివిల్ జడ్జి కోర్ట్ భవన ప్రారంభో త్సవానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులో హై కోర్టు పోర్ట్ పోలియో జడ్జి జే.అనీల్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగురావు నామాజీ , బార్ అససియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ,ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,మక్తల్ పట్టణానికి చెందిన న్యాయవాదులు మల్లికార్జున్, నారాయణ,కుర్మన్న గౌడ్ , దత్తాత్రేయ, ఆనంద్, సురేందర్, రామమోహన్, మోహన్ యాదవ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**భీంగల్, నవంబర్ 18,మన సాక్షి:**



భీంగల్ పట్టణంలో జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రజల మౌలిక సదుపాయాల కొరకు నిత్యం పనిచేస్తున్నారని వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఆయన అన్నారు. ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి సంవత్సరం కార్మికులకు రెండు జతల బట్టలు,చెప్పులు ఇవ్వాలని , నెలనెలా సబ్బులు ,నూనెలు పనిముట్లు అందచేయాలని అందజేయాలని మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలను నిర్వహించి తగిన వైద్యం అందించాలని ఆయన అన్నారు. కానీ ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే పద్ధతుల్లో చట్టాల్లో మార్పులు తీసుకురావటం జరుగుతుందని అందువల్ల కార్మిక వర్గం మరింత సంఘటితం గా పోరాటం చేయగలిగినప్పుడే తమ హక్కులను కాపాడుకోగలుగుతారని ఆయన అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ పని దినాలను పెంచుకోవడంతో పాటు చట్టాల అమలు కోసం కలిసి పోరాడాలని. అందుకొరకు రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 5 నుండి 9వ తేదీ వరకు మెదక్ పట్టణంలో జరగబోతున్నాయని ఈ మహాసభల్లో కార్మిక పోరాటాల పైన నిర్ణయం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ యూనియన్ నాయకులు పోషన్న, గంగవ్వ, బాలవ్వ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**రుద్రూర్,నవంబర్ 18,మన సాక్షి:**



రుద్రూర్ మండలం క్రీడలు మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, దేహదారుడ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయని రుద్రూర్ ఎస్సె సాయన్న అన్నారు. ఆదివారం నాడు అమన్ యూత్ ఆధ్వర్యంలో రుద్రూర్ మండల కేంద్రంలోని జవహర్ నగర్ కాలనీ మైదానంలో జరిగిన ఒకరోజు వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల ఓర్పు, పట్టుదల, లక్ష్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ఆయన అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలపై శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో 11 జట్లు పాల్గొన్నట్టు అమన్ యూత్ అధ్యక్షులు మొహమ్మద్ ఫుర్ఖన్ ఖాద్రి తెలియజేశారు. మొదటి బహుమతి జవహర్ నగర్ కాలనీ గౌస్ టీం కి మెమొంటో 4000 రూపాయల నగదు బహుమతి, ద్వితీయ బహుమతి సులేమాన్ నగర్ కు చెందిన షాదుల్ టీం మెమొంటో తోపాటు 2000 రూపాయలు నగదు బహుమతులు అందించినట్లు మొహమ్మద్ ఫుర్ఖన్ ఖాద్రి, ఉపాధ్యక్షులు షేక్ అవేజ్ తెలియజేశారు. మొదటి బహుమతి సాధించిన టీంకు 1000 రూపాయలు ద్వితీయ బహుమతి సాధించిన టీంకు 500 రూపాయలను విండో మాజీ చైర్మన్ పత్తి రాము స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ నిస్సార్, ఖిద్మాత్ సొసైటీ కార్యదర్శి షేక్ సుభాని, ఇమ్రాన్, జఫర్, జమీల్, అమన్ యూత్ సభ్యులు మొహమ్మద్ ఫుర్ఖన్ ఖాద్రి, ఉపాధ్యక్షులు లిఅవేజ్,షేక్ సిరాజ్, ముదస్సిర్, అసిఫ్, సిరాజ్, వసీం క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అభిషేకం

**మేడ్చల్,నవంబర్ 18,మన సాక్షి:**



ఆనంద్ బాగ్ లలితా పరమేశ్వరి దేవాలయంలో కార్తీక మాసం మంగళవారం సందర్భంగా వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం చేసిన ఆలయ అర్చకులు మణికంఠ శర్మ. అనంతరం ఆలయ ఈఓ పి శ్రీకాంత్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున భక్తులు అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ అమర్, మాజీ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మదక ద్రవ్యాల నిరోధకంపై ఆర్టీసీ ఉద్యోగులు ప్రతిజ్ఞ

**కరీంనగర్ నవంబర్ 18, మన సాక్షి:**



కరీంనగర్ ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలోని రీజనల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం మాదక ద్రవ్యాల నిరోధకంపై కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు రీజియన్ అధికారులు మరియు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ,ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా వుండడానికి కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) భూపతిరెడ్డి, డిప్యూటీ పర్సనల్ ఆఫీసర్ జి.సత్యనారాయణ, అకౌంట్స్ ఆఫీసర్, ఇ.శంకరయ్య, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, కరీంనగర్ బస్ స్టేషన్, ఎల్. మల్లేశం, రీజనల్ మేనేజర్ కార్యాలయ సూపర్‌వైజర్లు ఎన్. జ్యోత్స్న, బి.సత్తయ్య, ఎన్. శ్రీనివాస్, రవి కుమార్, కిరణ్, వేణుగోపాల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కరీంనగర్ జోన్ కార్యాలయ సూపర్‌వైజర్లు బోయెజ్ కుమార్, కె. సత్యం, జి. శ్రీధర్, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

# మాదకద్రవ్యాల నిరోదానికి కృషి

## జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**నారాయణపేట టౌన్, నవంబర్ 18,మన సాక్షి :**



మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రం లోని ఎస్.ఆర్ గార్డెన్ లో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైన్ ఏ కలెక్టర్ ప్రణయ్ కుమార్ సమక్షంలో అధికారులు, ఉద్యోగులు , విద్యార్థులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అలవర్చుకోవాలన్నారు. క్రమ శిక్షణతో కూడిన జీవనశైలి ఉన్నప్పుడే దూర అల్వాట్లకు దూరంగా ఉంటామని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాలు కానీ సిగరెట్ మద్యం లాంటివి ఆఫర్ చేసిన వాటిని నిరోధించాలని అది క్రమశిక్షణ ఉంటేనే వస్తుందని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు ఉదయం 5 గంటలకు నిద్రలేచి కాల కృత్యాలు తీర్చుకునే అలవాటు చేసుకోవాలన్నారు. నషా ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. అనంతరం అధికారులు యువకులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిఎంహెచ్వో జయ చంద్ర మోహన్ డి.పి.ఆర్.ఓ.రషీద్ పలు విభాగాల ఉద్యోగులు టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయబద్ధంగా విచారణ జరపాలి

**మేడ్చల్,నవంబర్ 18 మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం నమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూలై 15 – 2025 న అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చోటుచేసుకున్న ప్రోటోకాల్ ఉల్లంఘన వివాదం, కౌకూర్ ఫార్చ్యూన్ ఎంక్లేవ్ కాలనీ వాసులపై నమోదైన కేసు పునఃపరిశీలన, శాంతి భద్రతా చర్యల పురోగతి,అంశాలను డిజిపితో వివరంగా చర్చించి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలపై అనవసరమైన కేసులు నమోదు చేయకుండా, న్యాయబద్ధంగా విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తానని అన్నారు. దీనిపై పోలీసు డిజిపి బి. శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రాణంపల్లి గ్రామాన్ని పోచారం గ్రామంగా భావిస్తా

**రుద్రూర్,నవంబర్ 18,మన సాక్షి:**



రాణంపల్లి గ్రామాన్ని నా సొంత గ్రామమైన పోచారం గ్రామంగా భావిస్తానని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని రాణంపల్లి గ్రామంలో రూ.50 లక్షలతో మెటల్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంగళవారం బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజు మాట్లాడతూ.. బాన్సువాడ నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయంలో 11 వేల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా ఈ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేకూరుస్తుందని వివరించారు. అదేవిధంగా మున్నూరు కాపు సంఘంలో వంటశాల లేదని కోరగా, వంటశాల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే సభా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, ఉమ్మడి మండలాల ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా, తహసీల్దార్ తారాబాయి, ఎంపిడిఓ బాల గంగాధర్, మాజీ జడ్పీటీసి నారోజీ గంగారాం, దిశా కమిటీ మెంబర్ నడిపింటి నగేష్, నాయకులు పత్తి రాము, తోట సంగయ్య, పత్తి లక్ష్మణ్, నేరుగంటి బాలరాజు, పట్టేపు రాములు, షేక్ ఖాదర్, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ, కస్తూర్బా గాంధీ పాఠశాలలో పోస్టులకు ఆహ్వానం

**వెల్దండ, నవంబర్ 18, మన సాక్షి:**




నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నైట్ వాచ్ మెన్, మోడల్ స్కూల్లో హెడ్ కుక్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని మండల విద్యాధికారి చంద్రుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెల్దండ మండలం తో పాటు ఇతర మండలాల వారు ఎవరైనా మహిళలు అప్లై చేసుకోగలరని తెలిపారు. నైట్ వాచ్ మెన్, హెడ్ కుక్ కి విద్యార్హతలు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి, 18 సంవత్సరాల వయసు పైబడిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ దరఖాస్తు ఫారాలను వెల్దండ కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ కి 2025 నవంబర్ 19 నుంచి 2025 నవంబర్ 20 వరకు ఉదయం 10: 00 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు ఫారాలు సమర్పించాలని పేర్కొన్నారు.

# డ్రగ్స్ మూలాలు పెకిలించివేయాలి..!

## నిరంతరం విస్తృత తనిఖీలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్,నవంబర్ 18,మన సాక్షి:**

యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల మూలాలను పెకిలించివేయాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమ, విద్య తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాతుతూ మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు రాసిన చీటీ లేకుండా మత్తు మందులను, ఇంజక్షన్లను మెడికల్ షాపుల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ దుకాణాలలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో స్నేహిత కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విస్తృత అవగాహన కొనసాగించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాల్లో పోలీసులను భాగస్వాములను చేయాలని తెలిపారు. అనంతరం కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్ డిడక్షన్ కిట్లు, పోలీస్ డాగ్ సేవలను వినియోగిస్తున్నామని అన్నారు. నాఖాబంధి చేపట్టి విస్తృత తనిఖీలు చేస్తున్నామని వెల్లడించారు. మాదక ద్రవ్యాలు వినియోగం, సరఫరా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్, ఎక్సైజ్, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమం, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతుల భూముల సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తాం..!

**శివంపేట,నవంబర్ 18,మన సాక్షి:**



రైతుల భూములను హాలో సమస్యలను పరిష్కరించి న్యాయం చేయడానికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని శివంపేట మండల తాసిల్దార్ కమలాద్రి అన్నారు. శివంపేట మండలంలోని రత్నాపూర్ లో ఉన్న సర్వే నెంబర్లు 2 10. రెండు వందల పద్దెనిమిది సర్వే నెంబర్లు లో ఉన్న ఆ భూముల్లో ఉన్న పేద రైతులు 284 మంది గత కొన్ని సంవత్సరాల నుంచి కబ్జాలు ఉండి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని కొత్త పాస్ బుక్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన శివంపేట తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కమలాద్రికి రత్నాపూర్ గ్రామానికి చెందిన రైతులు వినతిపత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి తాత ముత్తాతల నుండి ఆ భూముల్లో కబ్జాలు ఉండి సాగు చేసుకుంటున్నా ఎన్నోసార్లు అధికారులు దృష్టికి చచ్చిన న్యాయం జరగలేదని ఇప్పటికైనా తమ భూముల సమస్యలను న్యాయం చేసి పరిష్కరించాలని వారు రైతులు అన్నారు. రైతులు బొగ్గుల శ్రీనివాస్ అల్లం నరసింహులు మ్యాదరి అశోక్ పుట్ల బాలయ్య చాకలి నరసింహులు గౌండ్ల నర్సింలు బొగ్గుల అశోక్ అల్లం సత్యమ్మ బొగ్గుల గంగయ్య అబిక్షపతి ఓట్ల కుమార్ జి వెంకటేశం యాదగిరి బొగ్గుల విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు గత కొన్ని సంవత్సరాల నుంచి కబ్జాలు ఉండి భూముల్లో సాగు చేసుకుంటున్నామని జిల్లా అధికారులు స్పందించి రైతుల భూముల సమస్యలను పరిష్కరించి కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని జిల్లా అధికారులకు ఆ గ్రామం చెందిన రైతులు విజ్ఞప్తి చేశారు తాసిల్దార్ కమలాత్రి మాట్లాడుతూ జిల్లా అధికారుల దృష్టికి రత్నాపూర్ రైతుల భూముల సమస్యలను తీసుకెళ్లి న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. నాయకులు ఆంజనేయులు రైతులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఏకాగ్రతతో శ్రద్ధగా చదవాలంటే మెరుగైన సదుపాయాలు ఉండాలి

**చౌటుప్పల్, నవంబర్18, మన సాక్షి:**



మన సొంత ఇల్లు కట్టుకునే సమయంలో ఎంత శ్రద్ధగా జాగ్రత్తలు తీసుకుంటామో విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలల భవనాలు కట్టే సమయంలో కూడా అంతే శ్రద్ధగా జాగ్రత్తగా కట్టాల్సిన అవసరం ఉందని
కేజీబీవీ, మోడల్ స్కూల్స్,గురుకుల పాఠశాలలకు వెంటనే ప్రత్యేకమైన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఫోన్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశించడం జరిగింది. సంస్థాన్ నారాయణపూర్ కస్తూరిబా బాలికల పాఠశాల నూతన బిల్డింగ్ ఆధునిక వసతుల కల్పనపై చౌటుప్పల్ లోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ,ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. దాంట్లో భాగంగానే మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1.50 కోట్ల రూపాయల సొంత నిధులతో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించారు. నియోజకవర్గంలోని 18 రెసిడెన్షియల్ పాఠశాలలో కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారు. దాంట్లో భాగంగానే ఈరోజు చౌటుప్పల్ లోని తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో నారాయణపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా నూతన భవనాల నిర్మాణం, నూతన మరుగు దొడ్ల నిర్మాణం, విద్యార్థుల భోజన శాల, వంటగది, ప్రహరీ గోడ నిర్మాణం, ఆటస్థలం ఆధునీకరణతో పాటు విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారం కోసం విద్యాశాఖ అధికారులు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) సత్యనారాయణ,చౌటుప్పల్ ఎంఈఓ గురువారెడ్డి,డిఈ శివ కుమార్, కాంట్రాక్టర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన

**మందమర్రి రూరల్,నవంబర్ 18,మన సాక్షి:**



జిల్లా కలెక్టర్,డి పి ఆర్. ఓ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధు లు ఓటు హక్కు గంజాయి డ్రగ్స్ పైసారంగపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారధి ముల్కల్ల మురళికళ్లా బృందంచేగ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మామిళ్ల లచ్చన్న లావుడ్ల రమేష్ .వెల్తూరి పోశం రామ టెంకి రాజ తిరుపతి గుడిసెల కృష్ణ చేగోడనిరోశ మిట్టపల్లి సంధ్య. తస్లీమ్ సుల్తానా సల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన టెక్మాల్ ఎస్ఐ

**అందోలు, నవంబర్ 18, మన సాక్షి:**



దొంగలను పట్టుకొని జైలుకు తరలించాల్సిన పోలీసులనే ఏసీబీ కి దొంగలు పట్టించడం విశేషంగా చెప్పవచ్చు. అందోలు నియోజకవర్గం పరిధిలోని మెదక్ ఉమ్మడి జిల్లా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ నేతృత్వంలోని ఏసీబీ అధికారుల బృందం టేక్మాల్ ఎస్ఐ రాజేష్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. టేక్మాల్ మండలం గొల్లగూడెంకు చెందిన లింగం అనే వ్యక్తి కర్ణాటక నుండి హార్వెస్టర్ ను లీజుకు తీసుకొని నడిపిస్తున్నాడు. మండలం పరిధిలోని హసన్‌మహ్మద్ పల్లి తాండాకు చెందిన పాండు, పరుశురాం అనే వ్యక్తులు హార్వెస్టర్‌కు చెందిన సామాగ్రిని ఈనెల 1వ తేదిన దొంగిలించారు. ఈనెల 2వ తేదిన పోలీస్‌స్టేషన్‌లో హార్వెస్టర్ యజమాని ఫిర్యాదు చేసారు. ఎస్ఐ రాజేష్ విచారణ చేపట్టి పాండు, పరుశరాంలు దొంగిలించినట్లుగా గుర్తించారు. వీరిద్దరిని స్టేషన్‌కు పిలిపించి మీపై కేసు లేకుండా చూస్తానని యజమానితో సెటిల్ చేస్తానని చెప్పడంతో దొంగిలించిన సామాగ్రిని ఎస్ఐకి అప్పగించారు. దీంతో పాటు జరిమానా కింద రూ.18వేల నగదును యజమానికి గ్రామ పెద్దల సమక్షంలో అప్పగించారు. కేసు కాకుండా చేసేందుకు గాను స్టేషన్‌లో సీసీ కెమెరాల మరమ్మత్తుల కోసం రూ. 40వేలు ఇవ్వాలని పాండుకు ఎస్ఐ తెల్పడంతో అదే రోజున ఎస్ఐ సూచించిన నంబర్‌కు ఫోన్‌పే ద్వారా రూ. 10వేలు పాండు అనే వ్యక్తి పంపారు. ఆ తర్వాత ఎస్ఐ వారం రోజుల పాటు సెలవుపై వెళ్లడంతో తిరిగి ఇటీవల విధుల్లోకి చేరి మిగతా డబ్బుల కోసం పాండు, పరుశరాంలను వేదించడంతో వారు ఈనెల 13వ తేది ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.

పారిపోయేందుకు ఎస్ఐ ప్రయత్నం

పాండు, పరుశరాంలకు ఏసీబీ అధికారులు రూ.30వేలు ఇచ్చి పక్కా స్కెచ్ తో ఏసీబీ అధికారులు టేక్మాల్ ఎస్ఐపై వలపన్నారు. మంగళవారం టేక్మాల్ పోలీస్ స్టేషన్ లో బాధితుల ద్వారా రూ.30 వేల రూపాయలను తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఒక్కసారిగా స్టేషన్ పై రైడ్ చేసి ఎస్ఐ రాజేష్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీంతో ఏసీబీ అధికారులకు చిక్కకుండా తప్పించుకొని స్టేషన్ లోని భవనంపైకి ఎక్కి ప్రహరీ గోడ దూకి పొలాల్లోకి పారిపోతుండగా సుమారుగా 20 నిమిషాల పాటు ఏసీబీ అధికారులు వెంబడించి ఎస్ఐ రాజేష్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం స్టేషన్ కు తరలించి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు.

బాణా సంచాలు కాల్చిన ప్రజలు

ఎస్ఐ రాజేష్‌పై ఏసీబీ దాడులు చేసిన విషయాన్ని తెలుసుకున్న టేక్మాల్ గ్రామస్థులు పోలీస్ స్టేషన్ కు చేరుకుని స్టేషన్ ఎదుట టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఖాకీ రూపంలో టేక్మాల్ కు పట్టిన శని వదిలిందంటూ బహిరంగంగా వాఖ్యానించడం విశేషం. గతంలో 2013 వ సంవత్సరంలో ఇదే స్టేషన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహించిన ప్రదీప్ కుమార్ కూడా ఏసీబీ అధికారులకు చిక్కడంతో గ్రామస్థులు సంబరాలు చేశారు.

# విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నారాయణపేట టౌన్,నవంబర్ 18, మన సాక్షి :**

విద్యార్థులు చదువు తోపాటు గ్రంథాలయాన్ని సద్వినియో గం చేసుకోవాలని నారాయణపేట గ్రంథాలయ కార్యదర్శి ఎం.ప్రతాప్ అన్నారు.పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలతో పాటు దేశ విదేశ విషయాలు తెలుసు కోనేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. గ్రంథాలయ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా గ్రంథాలశాఖ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోపట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలలో 150మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రెరియన్ శిల్ప, రామ్మోహన్ సిబ్బంది రఘు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘ బాధ్యులకు సన్మానం

**జగిత్యాల,నవంబర్ 18,మన సాక్షి:**




జగిత్యాల మండలం జాబితాపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘాల నూతన పాలక వర్గం ఏర్పడిన సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి నూతన బాద్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జాబితాపూర్ మున్నూరు కాపు అధ్యక్షుడిగా చిత్తారి గంగాధర్, ఉపాధ్యక్షులుగా అరె రాజారాం, అరిగేలా విజయ్ కుమార్, కోశాధికారిగా ఆరే రాజిరెడ్డి, చిత్తారి శంకర్, రైటర్లుగా కొలగాని నరేశ్, మారిశెట్టి సతీశ్,ఎన్నికైన కమిటీ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సబ్యులను జీవన్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. వారి వెంట జాబితాపూర్ మున్నూరు కాపు సభ్యులు, నాయకులు జంగిలి రాజిరెడ్డి, మారిశెట్టి లక్ష్మణ్, గాజుల రాజిరెడ్డి,ఆరె సాగర్, జోగం రవీందర్, కొక్కు శీను, ఆదె నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం నేత భూపాల్ రెడ్డి మృతికి నివాళులు

**చౌటుప్పల్, నవంబర్ 18, మన సాక్షి:**

చౌటుప్పల్ గ్రామ మాజీ సర్పంచి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని నివాసం ఉంటున్న భూపాల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాల్ రెడ్డి మరణం చాలా బాధాకరం అని, ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన అన్నారు. సర్పంచిగా,కమ్యూనిస్టు
నాయకుడిగా ప్రజలకు ఆయన చేసిన సేవలు ఎనలేనివి అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, బొంగు జంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



**శివంపేట,నవంబర్ 18,మన సాక్షి:**

నేటి యువత మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి తమ ఆరోగ్యం కాపాడుకోవాలి అంటూ మండల కేంద్రమైన శివంపేటలో మంగళవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల చేత మత్తు పానీయాలకు దూరంగా ఉండాలంటూ ర్యాలీ నిర్వహించారు. యువత డ్రగ్స్ కు నిర్మూలించడానికి యువత దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలి అంటూ ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీలో తాసిల్దార్ కమలాద్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ. లెక్చరర్లు కరుణాకర్ పెనిల్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మరకత శివాలయంలో హీరోయిన్ ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి,నవంబర్ 18,మన సాక్షి:**



సీతా ప్రయాణం కృష్ణతో సినిమా ఈనెల 14న థియేటర్లలో విడుదలై ప్రజాదరణ పొందడంతో నిర్మాత, ఖుషి టాకీస్ అధినేత, హీరోయిన్ రోజా భారతి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ మాట్లాడుతూ మరకత లింగేశ్వరుని ఆశీస్సులతో సినిమా సక్సెస్ ఫుల్ గా థియేటర్లలో ఆడుతుందని చెప్పారు. అనంతరం ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి, చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, అన్నదాన చైర్మన్ దర్శన్ గౌడ్, అర్చకులు ప్రమోద్, కమిటీ సభ్యులు గోపాల్.. హీరోయిన్ ను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

# టెట్ నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

**మిర్యాలగూడ,నవంబర్ 18,మన సాక్షి:**



బంజారా ఉద్యోగుల సంఘం సమాచార హక్కు చట్టం రాకముందు నుండి ఉపాధ్యాయులగా పనిచేస్తున్న వారిని టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాల్సిందేనని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ నాయక్ కోరారు. మంగళవారం మిర్యాలగూడలో బంజారా ఉద్యోగుల సంఘ సమావేశంలో అయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ తరబడి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు ప్రస్తుత రిటైర్మెంట్ సమయంలో టెట్ పాస్ కావాలనే నిబంధన విధించడం సరైనది కాదన్నారు. విద్యాశాఖలో మారుతున్న పరిస్థితుల అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం,విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించడం సరైంది అయినప్పటికీ టెట్ అమలులోకి వచ్చినప్పటినుండి టెట్ తప్పనిసరి చేయాలని సూచించారు. టెట్ తప్పనిసరి అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఎన్సీటిఈ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. 2012 తర్వాత ఎంపికైన ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష పాస్ అయి ఉన్నారని, ఆర్టీఈ యాక్ట్ అమల్లోకి రాకముందు ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఈనెల 19న న్యూఢిల్లీలో జరగనున్న ఎన్సిటిఈ సమావేశంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకొని ప్రకటించాలని కోరారు. కేంద్ర విద్యా శాఖ తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి పార్లమెంటులో చట్టం చేసి టెట్ నుండి మినహాయింపు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్లనాయక్,, శ్రీను నాయక్, లాలు నాయక్ సైదా నాయక్, జామ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# భారీగా నల్ల బెల్లం పటిక స్వాధీనం

**దేవరకొండ, నవంబర్ 18 మనసాక్షి :**

నల్గొండ ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆదేశాల మేరకు ఏఈఎస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పర్యవేక్షణలో చేపట్టిన ప్రత్యేక దాడుల్లో భారీ మొత్తంలో నల్ల బెల్లం అక్రమ రవాణా గుట్టు రట్టయింది. డిండి మండలం చెరుకుపల్లి క్రాస్ రోడ్స్ సమీపంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన రూట్ వాచ్ సందర్భంగా ఈ అక్రమాన్ని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టీఎస్–07యూఎం–2594 నంబర్ గల అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ వాహనాన్ని అధికారులు తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం, పటిక లభించాయి. మొత్తం 2400 కిలోల (80 బస్తాల్లో, ఒక్కో బస్తాలో 30 కేజీలు) నల్ల బెల్లంతో పాటు, 100 కిలోల పటికను అధికారులు సీజ్ చేశారు. ?ఈ కేసులో మొత్తం ముగ్గురు వ్యక్తులు అక్రమ రవాణాకు పాల్పడినట్టు గుర్తించారు. వారిలో మహమ్మద్ లతీఫ్ అనే వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అయితే రవాణాలో భాగస్వాములైన మరో ఇద్దరు వ్యక్తులు రత్లావత్ రమేష్ కేతవత్ రవి మాత్రం అదుపు తప్పి పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ?సీజ్ చేసిన నల్ల బెల్లం, పటిక రవాణాకు ఉపయోగించిన అశోక్ లేలాండ్ వాహనం అలాగే పట్టుబడిన నిందితుడిని కేసు పత్రాలను తదుపరి విచారణ నిమిత్తం దేవరకొండ ఎస్.హెచ్.ఓకు అప్పగించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వెల్లడించారు.

# శబరి కొండపై నిత్య అన్న ప్రసాద వితరణ ప్రారంభం

**చింతపల్లి. నవంబర్ 18 మన సాక్షి..**



చింతపల్లి మండలపరిది లో ని గొడకొండ్ల కృష్ణా పంపు హౌస్ ఎదురు గా నెల కొని వున్నా శ్రీ శభరి కొండ అయ్యప్ప స్వామి సన్నిధి లో మంగళవారం నుండి అయ్యప్ప స్వామిమాలా దారణ భక్తులకు దాత ల సహా కరం తో అన్నా దాన వితరణ కార్యక్రమం ప్రారంభం యింది.ప్రతి సంవత్సరం 100 నుండి 150 మంది అయ్యప్ప స్వాములు ఈ శబరి కొండపై మాలా దారణ వేసుకుని నిత్య పూజ లు చేసుకును0 టు న్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం స్వాము ల కు అన్న వితరణ అంద చేయడం జరుగుతుంది.మాలా దారణ స్వాములు భక్తి శ్రద లతో పూజలు నిర్వహించి నిత్య అన్న వితరణ కార్యక్రమం అందుకో గల రని మనవి. ఈ కార్యక్రమం లో గుడి చైర్మన్ కని. గిరి గోవర్ధన్ గురు స్వాములు మట్ట యాదయ్య మల్లజ జగత్తయ్య, మట్ట జంగయ్య, ప్రవీణ్శర్మ, కే . పరమేష్, లక్ష్మి న్, పుప్పాల వెంకటేశ్వర్ల. దాతలు తదితరులు ఈ కార్యక్రమం లో పాలుగొ న్నారు.

# ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**రామసముద్రం నవంబర్ 18 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో ప్రభుత్వ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని హౌసింగ్ పి డీ రమేష్ రెడ్డి, డిఈ జి. దీనదయాల్ రాజు సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండలానికి విచ్చేసిన ఆయన మండలంలో గతంలో మంజూరు అయిన ఇల్లు, వాటి నిర్మాణాల స్థితి అలాగే కొత్తగా వచ్చిన దరఖాస్తుల పై ఆరా తీశారు .ఇందులో గతంలో 2070 ఇల్లు మంజూరు కాగా అవి వివిధ దశలలో ఉన్నాయని,కొత్తగా 1090 దరఖాస్తులు వచ్చినట్లు హౌసింగ్ సిబ్బంది పి డీ కి వివరించారు.ఇల్లకోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల స్థల పరిశీలన త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం లో లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న వారందరికీ ఇల్లు మంజూరు చేస్తామని,ఇందుకు సంబంధించి ఈ నెల ఆఖరు వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.అలాగే ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయం పై ఇంకా స్పష్టత లేదని ఇళ్ల లబ్ధిదారులు అడిగిన ప్రశ్నకు పిడి సమాధానం ఇచ్చారు.ఈ సమావేశం లో రమేష్ రెడ్డి, దీనదయాలు రాజు,ఇంజనీర్ అసిస్టెంట్ లు లోకేష్, మండల మాలమహానాడు అధ్యక్షులు కృష్ణప్ప, డాక్టర్ శివకుమార్ రెడ్డి,లోక రాజు, గుట్టపాల్యం శంకర్ నాయుడు, ఎల్. శివ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి కమిటీ రిపోర్టును అమలు చేయాలి



**వేములపల్లి నవంబర్ 18 మన సాక్షి**

టీఎస్ యుటిఎఫ్ పిఆర్సి కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సంఘం మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగ సమస్యలపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ సిపిఎస్ ని రద్దు చేయాలని, సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినయించాలన్నారు. పెండింగ్లో ఉన్న నాలుగు డి ఏ లను మంజూరు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు అమలు చేయాలని, కేజీబీవీ సిఆర్టి లకు టైమ్స్ స్కేల్ మంజూరు చేయాలన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరం బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా మోటే రమాదేవి, ఉపాధ్యక్షులుగా చిట్యాల జానయ్య, గాదరి యాదమ్మ కోశాధికారిగా మాడుగుల సుమన్, కార్యదర్శులుగా పి శ్రీనివాస్, సిహెచ్ సైదులు, డి రవీందర్, కె హరిత, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన మండల కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ముర్తాల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రధానోపాధ్యాయులు బూరుగు రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా సాంప్రదాయ దినోత్సవం



**నాచారం,నవంబర్ 18,మన సాక్షి:**

ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. సంప్రదాయ దినోత్సవాన్ని విద్యార్థినులు ఘనంగా నిర్వహించారు. ప్రతి రోజు కళాశాలకు ఆధునిక దుస్తుల్లో వచ్చే విద్యార్థిని విద్యార్థులు ఈ రోజు మాత్రం సంప్రదాయ దుస్తులు ధరించి వచ్చారు. విద్యార్థినిలు చీరలు, లంగావోణీలు ధరించగా, విద్యార్థులు పంచే కట్టు తో సందడి చేశారు. ఈ విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు, ఆటపాటలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా కెఎంఈఎస్ కార్యదర్శి ఏ.వి. సుబ్రమణ్యం, వాణిజ్య విభాగం డీన్ ప్రొ. శ్రీరాములు, బిజినెస్ మేనేజ్మెంట్ హెడ్ ప్రొ. వై. జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి వారి కళలను, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రదర్శింపజేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దీని ద్వారా విద్యార్థులు మానసిక ఉల్లాసాన్ని పొందుతారని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. క్యాట్ వాక్, డాన్స్ లు అంత్యాక్షరి, పలు స్కిట్స్ ఆకట్టుకున్నాయి. విదేశీ విద్యార్థినిలు తమ సంస్కృతిని తెలిపేలా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో బిఓఎస్ డా. జి. విద్యాసాగర్ రావు, సీనియర్ ప్రొ. డా. వెంకటయ్య, ప్రొ. స్మిత సాంబ్రాణి, వైస్ ప్రిన్సిపాల్ డా. సమున్నత తదితరులున్నారు.

## అస్సాం రోడ్డు ప్రమాదంలో నల్లగొండ జిల్లా వాసి దుర్మరణం

**గుర్రంపోడు, నవంబర్ 18, మన సాక్షి:**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పిట్టగూడెం గ్రామానికి చెందిన పసిమేకల మల్లయ్య (లారీ డ్రైవర్) అస్సాం రాష్ట్రంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

మంగళవారం తెల్లవారుజామున అస్సాంలో ఎదురుగా వస్తున్న రెండు లారీలు వేగంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక లారీ డ్రైవర్ మల్లయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మల్లయ్య మృతితో పిట్టగూడెం గ్రామంలో,అతని కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబానికి ఆసరాగా ఉన్న వ్యక్తి అకాల మరణం చెందడంపై గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వాహనదారులు ప్రయాణం సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**మంగపేట, నవంబర్ 18,మన సాక్షి:**



వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, రాత్రి మరియు తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగపేట ఎస్సై టివిఆర్ సూరి సూచించారు. పొగమంచు కారణంగా రహదారుల పై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులను గుర్తించే వీక్షణ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోతుందని చెప్పారు. ఈ సమయంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున, అత్యవసరమైతే తప్ప రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయొద్దని ప్రజలను ఆయన హెచ్చరించారు. అలాగే దట్టమైన పొగమంచు సమయంలో వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వాహనాలను వేగంగా నడపకూడదని, పూర్తిగా శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాల్సిందిగా కోరారు. తక్కువ వీక్షణ కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభజన స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లు వాడాలన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ

**అందోలు, నవంబర్ 18, మన సాక్షి:**

మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకుగా ప్రజలకు అవగాహన అవసరమని జోగిపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు. మంగళవారం జోగిపేట పట్టణంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా ర్యాలీని నిర్వహించిన అనంతరం స్థానిక హనుమాన్ చౌరస్తాలో మానవహారాన్ని నిర్వహించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మాదక ద్రవ్య వినియోగం చిన్న ఆలవాటే పెద్ద ప్రమాదంగా మారొచ్చునని అన్నారు. డ్రగ్స్ వ్యసనం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, కుటుంబాలపై పడే ప్రభావం ఉందన్నారు. చెడు స్నేహితుల ప్రభావం నుంచి దూరంగా ఉండాలని సూచించారు. యువత దేశ భవిష్యత్తని భావించి మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**చౌటుప్పల్, నవంబర్ 18, మన సాక్షి**



చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పత్తి రైతు ఉపేందర్ రెడ్డి ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల సాగు చేసిన పత్తి పంట పాడై పోవడంతో అప్పు తీర్చే మార్గం లేక మానసికంగా కృంగిపోయి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది.విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి గారు బాధిత కుటుంబానికి భరోసాగా ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేస్తానని భరోసా కల్పిస్తూ హామీ ఇచ్చారు.

ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం ఉపేందర్ రెడ్డి కుటుంబానికి ఒక లక్ష రూపాయలు గ్రామస్తుల,రైతుల సమక్షంలో అందజేయడం జరిగింది.ఆర్థిక సహాయం పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారత్‌కు తలనొప్పిగా బంగ్లా పరిణామాలు !

ఏదేశాన్ని తిన్నగా బతకనీయకుండా ఆటలాడడం అమెరికాకు అలవాటుగా మారింది. అన్ని దేశాలపైనా ఆంక్షలు విధించడం, మోయలేని సుంకాలు విధించడం, బెదిరించడం పరిపాటిగా మారింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే, 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిం చారు. ప్రపంచ దేశాలన్నీ తన కనుసన్నల్లో ఉండాలన్న కోరిక అమెరికాలో బలంగా నాటుకుంటోంది. అందుకు అవసరమైన అన్ని కుయుక్తులు పన్నుతోంది. ఒక్కో దేశంలో వేలుపెడుతూ వాటిని కంట్రోల్ చేస్తోంది. ఇజ్రాయిల్‌ను అడ్డం పెట్టుకుని పాలస్తీనాపై దాడికి తెగించింది. ఇరాన్, ఖతార్‌లపైనా విరుచుకు పడింది. అలాంటి అవకాశం లేని చోట్ల రాజకీయంగా వేలుపెట్టి అక్కడున్న పాలకులను మార్చేస్తోంది. ఒక్క భారత్‌లోనే అది సాధ్యం కావడం లేదు. చైనాలో అస్సలు సాధ్యం కాదు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావడం, విభిన్న మతాలు, కులాల సమాహారం కావడంతో ఇక్కడ దాని పప్పులు ఉడకలేదు. ఇక్కడా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి వరుస ఆందోళనలు చూస్తుంటే సిఐఎ బాగా పని చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. మన పక్కనే ఉన్న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో పరోక్షంగా అమెరికా పాత్ర ఉంది. అలాగే పాక్‌ను మరోమారు దువ్వుతున్నారు. నేపాల్‌లో గొడవలు సృష్టించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు చుట్టుపక్కల దేశాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించారు. వీసాల విషయంలో అనేక రకాల నిబంధలను పెట్టారు. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడా అలజడుల వెనక అమెరికా హస్తం ఉందని అంతర్జాతీయ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇతరదేశాల్లో వేలు పెట్టడం వల్ల తాము చాలా నష్టపోయామని అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసీగబ్బార్ ఆమధ్య అంగీకరించారు. అయినా వెనకటి గుణమేల మారు అన్న చందంగా అమెరికా పరిస్థితి ఉంది. బంగాదేశ్‌లనే తీసుకుంటే అక్కడ హసీనాను గద్దె దించడం, యూనస్‌ను గద్దెనెక్కించడం చకచకా జరిగి పోయాయి. ఇప్పుడు హసీనాకు ఉరిశిక్షను కూడా విధించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం రసాయన ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడిచేసి అక్కడ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా గద్దె దింపింది. అలాగే సద్దాంను విచారణ పేరుతో బంధించి ఉరితీసే వరకు నిద్రపోలేదు. సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తీరు కూడా ఇరాక్‌ను పోలివుంది. హసీనా భారత్‌కు అనుకూలంగా ఉండడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదని అర్థం అవుతోంది. అందుకే ఆమెను పదవీచ్యుతురాలిని చేశాక భారత్‌లో ఆశ్రయం పొందారు. ఇప్పుడు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని అక్కడి ట్రిబ్యునల్ నిర్ణయించింది. ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ హసీనా ఎన్నో దుర్మార్గాలకు పాల్పడిందని ఏకరువు పెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశించారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరుచుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశారని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించా రంటూ, తీవ్రంగా గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలు నిరాకరించాయని న్యాయమూర్తులు ప్రకటించారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం చూస్తూనే ఉన్నాం. ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి

స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటే ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండాడారు. హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి,

పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరు తెచ్చుకుంది. తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించు కున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామీ, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు. పాకిస్థాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్‌ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉన్నాం. ఓ రకంగా పాకిస్థాన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.